


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 253, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, వెల రూ. 2 రూ/ శనివారం - 21 - 09 - 2024 సెల్ : 9441626873 , 8333857773

Published From thirupathi : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## హెజ్బొల్లా పై విరుచుకుపడిన ఇజ్రాయెల్

1000 రాకెట్ లాంచర్ బారెల్స్ ధ్వంసం!



లెబనాన్ లో పేజర్లు, వాకీ టాకీ ల పేలుళ్ల క్రమంలో..పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకున్నాయి.

లెబనాన్ లో పేజర్లు, వాకీ టాకీ ల పేలుళ్ల క్రమంలో..పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకున్నాయి. మిగతా..2లో

## నా హత్యకు కుట్ర: పన్నూ

అమెరికా కోర్టులో భారత ప్రభుత్వంపై పన్నూ దావా

సమన్లు జారీ చేసిన న్యాయస్థానం



న్యూఢిల్లీ: తనను హత్య చేయడానికి భారత ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపిస్తూ ఖలిస్తాన్ వేర్పాటువాది మిగతా..2లో

## పశ్చిమ బెంగాల్‌కు వరద పోటు

జార్కండ్‌కు నీరు వదిలే క్రమంలో పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాలను వరద నీరు ముంచెత్తడంతో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) వ్యవహరించిన తీరుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు.



కోల్‌కతా, : జార్కండ్‌కు నీరు వదిలే క్రమంలో పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాలను వరద నీరు ముంచెత్తడంతో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) వ్యవహరించిన తీరుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా..2లో

### లడ్డూ నాణ్యతపై ప్రమాణం చేసేందుకు

# వైవీ సుబ్బారెడ్డి సిద్ధమా?

నేను తిరుపతిలోనే ఉన్నా.. ప్రమాణానికి రావాలి.. వైవీ సుబ్బారెడ్డికి లోకేశ్ సవాల్

పనిచేయడంతో పాటు చేసిన పనిని చెప్పుకోవాలన్న లోకేశ్

'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరిక

తిరుమల పవిత్రతను కాపాడతామన్న మంత్రి

'ఉత్తమ కార్యకర్త', 'మన టీడీపీ యాప్ చాంపియన్స్' సమావేశంలో పాల్గొన్న లోకేశ్



బంగారుపాళ్యం: తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. లడ్డూ నాణ్యతపై ప్రమాణం చేసేందుకు ఆయన సిద్ధమా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో లోకేశ్ పర్యటించారు. 'ఉత్తమ కార్యకర్త- మన టీడీపీ యువ ఛాంపియన్స్', ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని తెలిసి షాక్ అయ్యా. లడ్డూ తయారీ నెయ్యిలో మిగతా..2లో

## జగన్‌కు టీఎంసీ, క్యూసెక్కులకు తేడా తెలియదు



నీటి పారుదల వ్యవస్థపై జగన్‌కు కనీస అవగాహన లేదన్న సోమిరెడ్డి

అమరావతిపై కుట్ర పూరిత చర్యలు చేస్తున్నారంటూ సోమిరెడ్డి అగ్రహం

కృష్ణానదికి రికార్డు స్థాయిలో వరద వచ్చినా అమరావతి సురక్షితమన్న సోమిరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారం కోల్పోయినా అమరావతిపై విషం కక్కడం మానడం మిగతా..2లో

## చంద్రబాబుది తప్పుడు ప్రచారం.. హిందువులకు వెంటనే క్షమాపణ చెప్పాలి



**తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వాడారన్న చంద్రబాబు**
**స్వామి లడ్డూతో చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారన్న భూమన**
**తాము ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని వ్యాఖ్య**

భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ తయారీలో ఫిష్ ఆయిల్, పంది కొవ్వు, బీఫ్ కొవ్వు వాడారనే విషయం కలకలం రేపుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ దారుణాలు జరిగాయని అధికార పక్షం ఆరోపిస్తోంది. గుజరాత్ లోని ల్యాబ్ లో జరిపించిన టెస్టులో ఈ విషయం బయటపడిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై మండిపడ్డారు. స్వామివారి లడ్డూను వాడుకుని చంద్రబాబు రాజకీయాలు చేయాలనుకున్నారని... అయితే ఆయన ప్రయత్నం బెడిసికొట్టిందని చెప్పారు. తమపై వేసిన అపవాదుకు ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని అన్నారు. వైసీపీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిగతా..2లో

## కశ్మీర్‌లో యువ వికాసం

శ్రీనగర్, కాత్రాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ హర్షం

జమ్మూకశ్మీర్ యువత ఇక నిస్సహాయులు కాదని, వారితో సాధికారత మొదలైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.



శ్రీనగర్/కాత్రా: జమ్మూకశ్మీర్ యువత ఇక నిస్సహాయులు కాదని, వారితో సాధికారత మొదలైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రజాస్వామ్యంపై యువతలో విశ్వాసం పెరిగిందని, ఓటుతో మార్పు వస్తుందని మిగతా..2లో

## 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం చేస్తాం



- ఇటీవల ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల దాడులు పెరిగిపోతున్నాయి.
- ఈనేపథ్యంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

ఢిల్లీ: ఇటీవల ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల దాడులు పెరిగిపోతున్నాయి. మిగతా..2లో

# బాధ్యులపై కఠిన చర్యలు

**తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం బాధాకరమన్న పవన్

ఇది అందరి మనోభావాలనూ దెబ్బతీసిందని వ్యాఖ్య

దేశంలోని దేవాలయాల సమస్యల పరిశీలనకు 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ఏర్పాటుకు డిమాండ్

సనాతన ధర్మాన్ని అపవిత్రం చేయకుండా ఉండేలా అందరూ కలిసిరావాలన్న పవన్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇవ్వడం జరిగింది. ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్న పవన్.. వైసీపీ హయాంలో పనిచేసిన టీటీడీ బోర్డు ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం బాధాకరమని అన్నారు. ఇది అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు. బాధ్యులపై మిగతా..2లో



## హైడ్రాకు అధునాతన యంత్రాలు



- 20 నుంచి 30 అంతస్తుల భవనాల కూల్చివేతలే లక్ష్యం
- అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా
- ఇప్పటి వరకు 300కు పైగా అక్రమ కట్టడాల కూల్చివేత
- అధునాతన కూల్చివేత యంత్రాలకు టెండర్లను ఆహ్వానించిన హైడ్రా

హైదరాబాదులోని చెరువుల్లో కట్టిన అక్రమ కట్టడాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 26 ప్రాంతాల్లో 300కు పైగా అక్రమ కట్టాలను హైడ్రా కూల్చివేసింది. అయితే ఇప్పటి వరకు కూల్చినవాటిలో ఆరంతస్తుల భవనమే ఎత్తైనది. త్వరలోనే 20 నుంచి 30 అంతస్తుల అక్రమ కట్టడాలను కూడా హైడ్రా కూల్చివేయనుంది. వీటిని నేలమట్టం చేయగల సామర్థ్యం ఉన్న అధునాతన యంత్రాలను సమకూర్చుకునేందుకు టెండర్లకు నోటిఫికేషన్ మిగతా..2లో

### ఓటుకు నోటు కేసులో సీఎం

# రేవంత్‌కు భారీ ఊరట

**హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా అని సుప్రీం ప్రశ్న**

కేసు విచారణను వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ జగదీశ్‌రెడ్డి పిటిషన్

రేవంత్‌రెడ్డి దర్యాప్తును ప్రభావితం చేశారనడానికి ఆధారాలు లేవన్న న్యాయస్థానం

అపోహలతోనే పిటిషన్ దాఖలు చేశారని పిటిషనర్‌కు మొట్టికాయలు

ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సుప్రీం కోర్టు లో ట్రాన్స్‌ఫర్ పిటిషన్‌ను దాఖలు చేశారు.




ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సుప్రీం కోర్టు లో ట్రాన్స్‌ఫర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ మేరకు ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. కేసులో రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనే విషయం మిగతా..2లో

## అవి బయటపడకుండా ఉండేందుకు హైడ్రాను వాడుకుంటున్నారు



- హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలన్న ఈటల రాజేందర్
- కేబినెట్‌లో చర్చించి హైడ్రాకు చట్టబద్ధత తీసుకు రావాలన్న ఎంపీ
- మున్సిపాలిటీల్లోనూ హైడ్రాలాంటి వ్యవస్థ రావాలన్న రఘునందన్ రావు

చెరువులు, కుంటల రక్షణ లక్ష్యంగా పని చేస్తున్న హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఈరోజు జనగామ జిల్లాలో పర్యటించిన ఈటల మాట్లాడుతూ... హైడ్రాకు ఇప్పటి వరకు ఎలాంటి చట్టబద్ధత లేదన్నారు. అందుకే కేబినెట్‌లో చర్చించి హైడ్రాకు చట్టబద్ధత తీసుకు రావాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుమ్ములాటలు ఉన్నాయని, మిగతా..2లో

# హెజ్బొల్లా పై విరుచుకుపడిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ దళాలు హెజ్బొల్లా ను లక్ష్యంగా చేసుకొని తీవ్రంగా దాడులు చేస్తున్నాయి. దక్షిణ లెబనాన్ లో హెజ్బొల్లా స్థావరాలపై ఫైటర్ జెట్లతో ఇజ్రాయెల్ భీకర దాడులు జరిపినట్లు తెలుస్తోంది. కాగా గురువారం అర్ధరాత్రి నుంచి ఇప్పటివరకు ఇజ్రాయెల్ దళాలు 1000 హెజ్బొల్లా రాకెట్ లాంచర్ బారెల్స్ ను ధ్వంసం చేసింది.అయితే ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకోవడానికే ఆ రాకెట్ లాంచర్ బారెల్స్ ను హెజ్బొల్లా మోహరించినట్లు.. ఇజ్రాయెల్ ఆరోపించింది. అందుకే హెజ్బొల్లా దాడులను కట్టడి చేసేందుకు తమ దాడులు తీవ్రతరం చేస్తున్నట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. దీంతో మధ్య ప్రాచ్యంలోని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వందలాది సర్వీసులను రద్దు చేస్తున్నట్లు విమానయాన సంస్థలు ప్రకటించాయి.

# పశ్చిమ బెంగాల్‌కు వరద పోటు

మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. జార్కండ్‌ను రక్షించడం కోసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఈ విధంగా వ్యవహరించడం వల్లే వరద నీరు రాష్ట్రానికి పోటెత్తిందన్నారు. అవసరమైతే దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌తో తెగ తెంపులు చేసుకునేందుకు తాము సిద్ధంగా సీఎం మమత స్పష్టం చేశారు.జార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దులను మూడు రోజుల పాటు మూసి వేయాలని అధికారులను సీఎం మమత ఆదేశించారు. ఇది కేవలం మనవ తప్పదమని ఆమె పేర్కొన్నారు. డీవీసీ.. డ్యామ్‌ల వద్ద పూడిక తీయడంలో దారుణంగా విఫలమయిందని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో వరద నీరు చుట్టు ముట్టిన హౌరా, మిద్నాపూర్ జిల్లాల్లోని పలు వరద నీటి ప్రభావిత ప్రాంతాల్లో సీఎం మమత పర్యటించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇదేమీ వర్షపు నీరు కాదన్నారు. డీవీసీ వదిలిన నీరు అని ఆమె వ్యంగ్యంగా అన్నారు. డీవీసీ వ్యవహార శైలి ఇదే విధంగా కొనసాగితే.. వ్యతిరేకంగా పెద్ద ఉద్యమాన్ని చేపడతామని సీఎం మమతా బెనర్జీ హెచ్చరించారు. డీవీసీ డ్యామ్‌ల్లో నీటి స్టోరేజ్ కేపాసిటిపై ఈ సందర్భంగా ఆ సంస్థకు పలు ప్రశ్నలను సీఎం మమత సంధించారు.

# హైడ్రాకు అధునాతన యంత్రాలు

విడుదల చేసింది. మరోవైపు కూల్చివేతల వ్యర్థాలను తొలగించేందుకు కూడా టెండర్లను ఆహ్వానించింది. వ్యర్థాలను తొలగించడంతో పాటు చెరువుల్లో పూడిక మట్టిని కూడా వెలికి తీయాలని ప్రభుత్వం నిర్ణయించింది. శేరిలింగంపల్లి ప్రాంతంలో ఉన్న నాలుగు చెరువులను పూర్వస్థితికి తీసుకొచ్చేందుకు టెండర్లు పిలిచామని హైడ్రా అధికారులు వెల్లడించారు. మరోవైపు హైడ్రాకు చెందిన ఓ అధికారి మాట్లాడుతూ... చెరువులు, ప్రభుత్వ భూముల్లో కొందరు ప్రముఖులు నిర్మాణాలను చేపట్టారని తెలిపారు. వాటిని గంట నుంచి మూడు గంటల వ్యవధిలోనే కూల్చాల్సి ఉంటుందని... లేకపోతే వారు కోర్టులను ఆశ్రయించి స్టే తెచ్చుకుంటారని చెప్పారు. ఎన్ కన్వెన్షన్ ను కూల్చేటప్పుడు కూడా ఇలాంటి సమస్యే వస్తుందని ముందే ఊహించామని... అందుకే ముందు రోజు 3డీ చిత్రంతో ఆన్ లైన్ లో నమూనా కూల్చివేతను చేపట్టామని... మరుసటి రోజున ఉదయం 10 గంటల్లోపు కట్టడాన్ని కూల్చివేశామని తెలిపారు. కూల్చివేతల్లో ఆలస్యం, సమస్యలు ఉండకూడదనే సరైన యంత్రాలను, సంస్థలను సమకూర్చుకుంటున్నామని చెప్పారు. కూల్చివేతలకు నాలుగు గంటలకు ముందు మాత్రమే కాంట్రాక్టర్ కు పిలుపు వెళ్తుందని తెలిపారు. కాంట్రాక్టు పొందిన సంస్థలు ఓఆర్ఆర్ పరిధిలో ఎక్కడికైనా వారి వాహనాలను తీసుకెళ్లాల్సి ఉంటుందని చెప్పారు.

# కశ్మీర్‌లో యువ వికాసం

వారంతా నమ్ముతున్నారని తెలిపారు. గురువారం జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో, రియాసీ జిల్లా కాత్రాలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని పునరుద్ఘాటించారు. తమ పరిపాలనలో ఇక్కడి యువతరం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.జమ్మూకశ్మీర్ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బీజేపీ ఎన్నో హామీలు ఇచ్చిందని, అవన్నీ నెరవేరుస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలపై మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఈ మూడు కుటుంబ పార్టీలు సొంత లాభం కోసం ప్రజాస్వామ్యాన్ని, కాశ్మీరియత్‌ను అణచివేశాయని మండిపడ్డారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించకుండా దగా చేశా యని ఆరోపించారు. ఓటు వేసినా, వేయకున్నా ఆ మూ డు కుటుంబాలే పెత్తనం చెలాయిస్తాయన్న ఆలోచన యువతలో ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే...

## ప్రజాస్వామ్య పండుగ

"జమ్మూకశ్మీర్‌లో గత ఐదేళ్లలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతంలో సాయంత్రం 6 గంటలకే ఎన్నికల ప్రచారం నిలిపివేయాల్సి వచ్చేది. ఇంటింటి ప్రచారం అసాధ్యమే. ఇప్పుడు అర్ధరాత్రి దాకా స్వేచ్ఛగా ప్రచారం చేసుకోవచ్చు. ఎలాంటి ఆటంకాలు లేవు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్నారు. ఓటు ప్రజాస్వామిక హక్కు, ఆ హక్కుతో చుట్టూ ఉన్న సమాజంలో కోరుకున్న మార్పును సాధించుకోవచ్చన్న భరోసా యువతలో ఏర్పడింది. సాధికారత దిశగా ఇదొక గొప్ప ముందడుగు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు ఏటా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తాం.కుటుంబంలో ఒక మహిళకు ఏటా రూ. 18 వేల చొప్పున ఇస్తాం. ఆరోగ్య బీమాను రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతాం. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందాన్నలదే మా ఆశయం. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయి. నూతన జమ్మూకశ్మీర్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్లే ఎన్నికలివి. అందుకే తెలివిగా ఓటు వేయాలి. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి.దశాబ్దాలుగా కొనసాగుతున్న వివక్షకు చరమగీతం పాడుతాం. ఇప్పుడు మన నినాదం అబ్‌కీ బార్.. బీజేపీ సర్కార్" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు

# 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం చేస్తాం

ఈనేపథ్యంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.హింసను వీడి లొంగిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ హింసాకాండలో 55 మంది బాధితులను ఉద్దేశించి ఆయన శుక్రవారం ఈమేరకు వ్యాఖ్యానించారు.దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించుకున్నారని అమిత్‌షా పేర్కొన్నారు. మావోయిస్టులు ఒకప్పుడు పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి వరకు కారిడార్ ఏర్పాటుచేయాలని భావించారని కానీ, మోదీ నేతృత్వంలో దాన్ని ధ్వంసం చేశామన్నారు. ఈసందర్భంగా హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా జరిపిన ఆపరేషన్లలో భద్రతా బలగాలు గణనీయమైన విజయాన్ని సాధించారన్నారు.ఇక, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో మావోయిస్టుల హింసాకాండ బాధితులకు హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ త్వరలో సంక్షేమ పథకాన్ని రూపొందిస్తుందన్నారు. ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల ద్వారా బాధితులకు సహాయం అందిస్తామని షా వెల్లడించారు.

# జగన్‌కు టీఎంసీ, క్యూసెక్కులకు తేడా తెలియదు

లేదని మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన నిన్న మీడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణానదికి ఇటీవల రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా పక్కనే ఉన్న అమరావతికి ఎటువంటి ఇబ్బంది రాలేదన్నారు. చంద్రబాబు పాలనా దక్షతతో అమరావతికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ కుట్ర పూరిత చర్యలకు దిగుతున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.పకృతి విపత్తులకు మహానగరాలే విలవిల్లాడుతున్నాయని అన్నారు. సముద్ర మట్టానికి 536 మీటర్ల ఎత్తులో ఉన్న హైదరాబాద్ సహా సముద్రపు ఒడ్డున ఉన్న చెన్నై, ముంబయి నగరాలు కూడా వర్షాలకు జల దిగ్బంధంలో చిక్కుకున్న విషయాలను గుర్తు చేశారు. భారీ వరదలు వచ్చినా అమరావతి సురక్షితంగా ఉందన్నారు. సచివాలయం, హైకోర్టు కార్యకలాపాలు యథావిధిగా సాగాయని తెలిపారు. నీటి పారుదల వ్యవస్థపై జగన్‌కు కనీస అవగాహన లేదని విమర్శించారు. ఆయనకు టీఎంసీ, క్యూసెక్కులకు కూడా తేడా తెలియదని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

# చంద్రబాబుది తప్పుడు ప్రచారం.. హిందువులకు వెంటనే క్షమాపణ చెప్పాలి

నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు ఫేక్ రిపోర్టుతో జాతీయ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. హిందువులను చంద్రబాబు అవమానించారని... ఆయన వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తిరుమల స్వామివారి లడ్డూను వాడుకుని రాజకీయం చేద్దామనుకున్న నారా చంద్రబాబు నాయుడి ప్రయత్నం బెడిసి కొట్టిందని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తమపై వేసిన అపవాదుకు ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమని ప్రకటించారాయన. జూలై 17 టీటీడీ ఈవో శ్యామల రావు చాలా స్పష్టంగా శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఎడిడబుల్ ఆయిల్ ఉంది అని స్పష్టంగా చెప్పారు. అయినా.. కేవలం ప్రత్యర్థి పార్టీను దెబ్బ తీయాలని ఉద్దేశంతో చంద్రబాబు తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. ఇప్పుడు మరింత రెచ్చిపోయి.. ఎన్డీడీబీ ఫేక్ రిపోర్ట్ ఇచ్చి జాతీయ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు.నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు . ఈ ఆరోపణలపై అధికారులు కాకుండా స్వయంగా చంద్రబాబే ఎందుకు మాట్లాడుతున్నారు?. చంద్రబాబు సర్కార్‌కు మేం చాలెంజ్ చేస్తున్నాం. మా మీద పడిన అపవాదుపై విచారణకు సిద్ధంగా ఉన్నాం. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి. అవసరమైతే.. సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.టీటీడీ ప్రతిష్ఠ ను దిగజార్చడానికి చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. మీ అసలు విష స్వరూపం బయట పడింది. హిందువులందరినీ చంద్రబాబు అవమానించారు. ఆయన తక్షణమే హిందూ జాతికు క్షమాపణ చెప్పాలి.చంద్రబాబు జీవితం అంతా అబద్ధపు హామీలే. రాజకీయంగా ఎదగడానికి ఎన్నో కుయుక్తులు, కుట్రలు చేశారు.. ఇంకా చేస్తున్నారు.

# ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌కు భారీ ఊరట

అపోహ మాత్రమేనని అభిప్రాయ పడింది. ఈ విషయంలో ఊహాజనిత జగదీష్‌రెడ్డి పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయలేమని, స్పష్టమైన ఆధారాలు లేకుండా పిటిషన్ దాఖలు చేశారని తెలిపింది. కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు కోర్టు నిరాకరిచింది.అదేవిధంగా దర్యాప్తు విషయంలో సీఎం , హోంమంత్రి కి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని ధర్మాసనం పేర్కొంది. విచారణలో రేవంత్ జోక్యం చేసుకోవద్దని, ఒకవేళ జోక్యం చేసుకుంటే పిటిషనర్ సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని కోర్టు పేర్కొంది. దీంతో ఓటు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డి కి ఊరట లభించినట్లైంది. ట్రయల్ కోర్టు కూడా పారదర్శకంగా కేసు విచారణను పాదర్శకంగా చేపట్టాలని తెలిపింది. అదేవిధంగా కోర్టు రేవంత్ రెడ్డికి పలు సూచనలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉందని అన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని సూచించారు. వ్యాఖ్యల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలను ధర్మాసనం అంగీకరించింది.కాగా, తెలంగాణ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నామినేటెడ్ ఎమ్మెల్యే ను కొనేందుకు నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ముడుపులు ఇచ్చేందుకు ప్రయత్నించారని ఏసీబీ కేసు నమోదు చేసింది. అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు తో రేవంత్‌రెడ్డి కాల్ రికార్డింగ్స్ కూడా బయటకు వచ్చాయి. అదేవిధంగా నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ నివాసంలో నగదుతో కూడిన బ్యాగ్‌తో రేవంత్‌రెడ్డి భేటీ అయిన వీడియో ఫుటేజ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఆ కేసులో రేవంత్‌రెడ్డి జైలుకు కూడా వెళ్లివచ్చారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా ఓటుకు నోటు కేసు విచారణ హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్ కు మార్చాలని సుప్రీం కోర్టులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో సహా రేవంత్ రెడ్డి, ప్రతివాదులకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.ఓటుకు నోటు కేసులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.కేసును బదిలీ చేయాలన్న ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ పిటిషన్‌పై విచారణను ముగించింది. కేసు విచారణపై విశ్రాంత జడ్జి పర్యవేక్షణకూ అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. భవిష్యత్‌లో సీఎం జోక్యంపై ఆధారాలుంటే కోర్టుకు వెళ్లొచ్చని తెలిపింది."స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారు. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలి. కేసు విచారణలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోకూడదు. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదు. విచారణ జరుగుతున్న దశలో జోక్యం చేసుకోలేం" అని సుప్రీంకోర్టు పేర్కొంది.విచారణ సందర్భంగా రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టు పలు సూచనలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని.. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని పేర్కొంది. గతంలో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా చేసిన వ్యాఖ్యల విషయంలో రేవంత్‌రెడ్డి చెప్పిన క్షమాపణలను సుప్రీంకోర్టు అంగీకరించింది.ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్‌రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది.ప్రతివాది రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ ఇవాళ (శుక్రవారం) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది.సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

రేవంత్‌కు కీలక సూచనలు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విధితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

# బాధ్యులపై కఠిన చర్యలు



సాధ్యమైనంత కఠిన చర్యలు తీసుకోవడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ తెలిపారు.అలాగే దేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించేలా జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియా, వారి సంబంధిత డొమైన్‌లందరిచే ఈ విషయంపై చర్చ జరగాలి. సనాతన ధర్మాన్ని ఏ రూపంలోనైనా అపవిత్రం చేయకుండా ఉండేలా అందరూ కలిసిరావాలి అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల లడ్డూ పై వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ఇటీవల సీఎం చంద్రబాబు శ్రీవారి లడ్డూ ప్రసాదంపై చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి.తిరుమల సనాతన సాంప్రదాయాలను, పవిత్రతను మంటగలిపేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన ఫైర్ అయ్యారు. తాజాగా లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వాడినట్లుగా ల్యాబ్ రిపోర్ట్స్ బయటకు రావడంతో ఆయా పార్టీల నాయకులు, సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. తాజాగా ఇదే అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ '%శ%' (ట్విట్టర్) వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి బాలాజీ ప్రసాదంలో జంతువుల కొవ్వును ఉపయోగించిన విషయం తెలిసి మనమంతా కలత చెందామని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన టీటీడీ బోర్డు ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. దేవాలయాల అపవిత్రత, భూమి సమస్యలు, ఇతర ధార్మిక పద్ధతులకు సంబంధించిన అనేక సమస్యలపై నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయని అన్నారు. మొత్తం దేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించేందుకు జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ను ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియాలో చర్చ జరగాలని అన్నారు. 'సనాతన ధర్మాన్ని' పవిత్రం చేసేందుకు అందరూ కలిసి రావాలని తాను భావిస్తున్నానని పవన్ ట్వీట్ చేశారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. ఈ మేరకు ఆయన నేడు . 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన సమాధానం ఇచ్చారు.ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్న పవన్ వైసీపీ హయాంలో పనిచేసిన టీటీడీ బోర్డు ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం బాధాకరమని అన్నారు. ఇది అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు. బాధ్యులపై సాధ్యమైనంత కఠిన చర్యలు తీసుకోవడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ తెలిపారు.

## సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పడాలి

అలాగే దేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించేలా జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియా, వారి సంబంధిత డొమైన్‌లందరిచే ఈ విషయంపై చర్చ జరగాలి. సనాతన ధర్మాన్ని ఏ రూపంలోనైనా అపవిత్రం చేయకుండా ఉండేలా అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.

# లడ్డూ నాణ్యతపై ప్రమాణం చేసేందుకు వైవీ సుబ్బారెడ్డి సిద్ధమా?

కల్తీ చేశారని నివేదికలు వచ్చాయి. దేవుడి దగ్గరకూడా రాజకీయాలు చేశారు. ప్రజాప్రభుత్వం తితిదేను ప్రక్షాళన చేస్తుంది. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటాం. కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదలను. క్యాన్సర్ గడ్డలా మారిన పాపాల పెద్దిరెడ్డిని వదిలిపెట్టం.దేశ చరిత్రలో ఏ ప్రభుత్వానికి ఇవ్వని మెజార్టీని మాకు ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటాం...సమస్యలు తీరుస్తాం. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం. వైకాపా నేతలు చేసిన తప్పులను ప్రక్షాళన చేస్తున్నాం. పూతలపట్టు, బంగారుపాళ్యం గ్రామాలు నా గుండెల్లో ఉంటాయి. గతంలో ఓ డీఎస్పీ నాపై దాడి చేస్తే ప్రజలు మాకు అండగా ఉన్నారు. " అని లోకేశ్ తెలిపారు.ప్రజలు మనపై పవిత్ర బాధ్యత పెట్టారని, దానిని హుందాగా నెరవేర్చాలని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించేందుకు చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం చేరుకున్న లోకేశ్.. ఈ ఉదయం ఎస్ఎల్‌వీ కల్యాణమండపంలో నిర్వహించిన 'ఉత్తమ కార్యకర్త' 'మన టీడీపీ యాప్ ఛాంపియన్స్'తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారెంటీ 2023-24 కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మన టీడీపీ యాప్ ద్వారా ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

నాపై 23 కేసులు పెట్టారు

2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం మనల్ని చాలా ఇబ్బందులకు గురిచేసిందని, తనపై అక్రమంగా 23 కేసులు నమోదు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఐదేళ్లు బాగా కష్టపడ్డారని కొనియాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమికి ప్రజలు 164 సీట్లు ఇచ్చి మనపై పవిత్ర బాధ్యత పెట్టారని, దానిని హుందాగా నెరవేరుద్దామని పేర్కొన్నారు.

వ్యవస్థలను నాశనం చేసిన అధికారులపై చర్యలు

చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడంతోపాటు వ్యవస్థలను నాశనం చేసిన అధికారులు, నాయకులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశామని, క్యాన్సర్ గడ్డలా మారిన పాపాల పెద్దిరెడ్డిని వదిలిపెట్టేది లేదని హెచ్చరికలు జారీచేశారు.

100 రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చాం

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అనేక హామీలు నెరవేర్చామని, మెగా డీఎస్సీ ద్వారా 16,400 పోస్టులు భర్తీ చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, దివ్యాంగ పెన్షన్ ను రూ. 3వేల నుంచి రూ.6 వేలకు పెంచామని, శాశ్వత అంగవైకల్యం ఉన్నవారి పెన్షన్ రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచామని తెలిపారు. పేదవారి ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. 2019 కంటే తక్కువ ధరకు ఇసుక అందేలా చూస్తామని పేర్కొన్నారు. పాదయాత్రలో రోజుకో అబద్ధం చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. పాదయాత్రలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాటతప్పారని, సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అమలుచేయలేదని విమర్శించారు.

టీటీడీ పవిత్రతను కాపాడతాం

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని విని షాక య్యామని, ఇందుకు సంబంధించిన రిపోర్టులు కూడా బయట పెట్టినట్టు లోకేశ్ తెలిపారు. తిరుమలలో ప్రమాణానికి సిద్ధమని టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సవాల్ విసిరారని, తాను తిరుపతిలోనే ఉన్నానని, ప్రమాణానికి సిద్ధమని స్పష్టం చేశారు.

# నా హత్యకు కుట్ర: పన్నూ

గురుపత్వంత్ సింగ్ పన్నూ ఇటీవల అమెరికా కోర్టును ఆశ్రయించాడు. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు ఫర్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్‌లో దావా వేశాడు. దీనిపై న్యాయస్థానం స్పందించింది. భారత ప్రభుత్వంతోపాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, భారత నిఘా సంస్థ 'రా' మాజీ అధినేత సమంత్ గోయల్, ఉద్యోగి విక్రమ్ యాదవ్, భారత వ్యాపారవేత్త నిఖిల్‌గుప్తాకు తాజాగా సమన్లు జారీ చేసింది.సమన్లు అందుకున్న వ్యక్తులు 21 రోజుల్లోగా సమాధానం చెప్పాల్సి ఉంటుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 21 నుంచి 23వ తేదీ దాకా అమెరికాలో పర్యటించనున్నారు. ఇంతలోనే అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. గురు పత్వంత్‌సింగ్ పన్నూకు కెనడాతోపాటు అమెరికా పౌరసత్వం ఉంది.

## ఉగ్రవాది వేసిన దావాపై సమన్లా?

గురు పత్వంత్ సింగ్ పన్నూ వేసిన దావాపై తమకు అమెరికా కోర్టు సమన్లు జారీ చేయడం పట్ల భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉగ్రవాది అయిన పన్నూ వేసిన దావాపై భారత ప్రభుత్వానికి సమన్లు జారీ చేయడం పూర్తిగా అసమంజసమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై పన్నూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. పన్నూ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖలిస్తాన్ సంస్థపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం%-%1967 కింద నిషేధం అమల్లో ఉందని గుర్తుచేశారు.

# అవి బయటపడకుండా ఉండేందుకు హైడ్రాను వాడుకుంటున్నారు

అవి బయటపడకుండా ఉండేందుకు హైడ్రా పేరుతో డైవర్షన్ చేస్తున్నారని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల భూములు లాక్కోవడానికి రేవంత్ రెడ్డి జాగీరు కాదన్నారు. చెరువులు, వాగుల రక్షణ కోసం అవసరమైతే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకురావాలి

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో హైడ్రా వంటి వ్యవస్థను తీసుకు రావాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డిలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని అమీన్‌పూర్‌లో ప్రైవేటు సర్వే నెంబర్ వేసి ప్రభుత్వ భూమిలో అపార్టుమెంట్ కట్టారని ఆరోపించారు. అందులో ఉంటున్న వారికి అధికారులు నోటీసులు ఇచ్చారని, కానీ అక్కడ నివసిస్తున్న వారు అమాయకులని అన్నారు. చాలామంది అమాయకులు ఇలా ఇళ్లను కొనుగోలు చేసి నష్టపోతున్నారని వాపోయారు.ప్రభుత్వ ఆసుపత్రులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రఘునందన్ రావు మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక సంఘటనను చూపి కొత్త ప్రభుత్వంలో ఒకేసారి మార్పు జరగాలని కోరుకోవడం సరికాదన్నారు. తాము కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలకడం లేదని, సద్విమర్శలు ఉండాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆసుపత్రులను బ్రహ్మాండంగా చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చేదన్నారు. గాంధీ ఆసుపత్రిలో ఎంతమంది చనిపోయారు? ఎవరి హయంలో ఎంతమంది రైతులు చనిపోయరు? లెక్కలు తీయాలన్నారు.

అఖండ భూమి

శనివారం 21-09-2024

# ఇది మంచి ప్రభుత్వం






**( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి సర్పంచ్ ఎనిబెర అనూషమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో ప్రజలు 100% సంతృప్తిగా ఉన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రశంసించారు.అనంతరం గ్రామ సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటి గడపగడపకు వెళ్లి 100 రోజులలో జరిగిన అభివృద్ధి మరియు పదకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి సచివాలయం పంచాయత్ సెక్రెటర్ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు మరియు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గెడ్డ లో కొట్టుకు పోయి మహిళా మృతి.



**జి.మాడుగుల, ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**వరద ఉధృతికి ఉరకలేస్తు ప్రవహిస్తున్న గెడ్డ దాటే ప్రయత్నంలో కొట్టుకుపోయి మహిళా గురువారం రాత్రి మృతి చెందింది. మండలంలోని సొలభం పంచాయతీ బంగారు బూడే గ్రామానికి చెందిన కోర్ర కాంతమ్మ గురువారం తన తల్లిదండ్రుల గ్రామ మైన వయ్యారి గరువు కు బయలుదేరింది. వయ్యారి గరువు వెళ్లాలంటే మధ్యలో గడ్డ దాటాల్సిందే. గురువారం విస్తృతంగా కురిసిన వర్షాల వల్ల గడ్డ పొంగి ప్రవహిస్తున్నట్లు గమనించని కాంతమ్మ గడ్డ దాటేందుకు ప్రయత్నం చేసింది. గెడ్డ ఉధృతికి కాంతమ్మ సుమారు 100 మీటర్ల వరకు కొట్టుకుపోయి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. కాంతమ్మ మృతి పట్ల కుటుంబ సభ్యులు జి.మాడుగుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మృతురాలికి కుటుంబానికి వరదసహాయం కింద నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ.

## పత్తికొండ క్లస్టర్ ఏపీడి పకీరప్ప.




**తుగ్గలి సెప్టెంబర్ 20 ( అఖండ భూమి న్యూస్:-)** మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని పత్తికొండ క్లస్టర్ ఏపీ డి పకీరప్ప అన్నారు. శుక్రవారం తుగ్గలి గ్రామపంచాయతీ లోగల కస్తూరిబా స్కూల్ నందు' స్వచ్ఛతా హి సేవ'కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామకృష్ణ, క్లస్టర్ టి ఏ వెంకప్ప, ఈసీ ప్రదీప్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు జిసి రామాంజనేయులు, చంద్రశేఖర్, రామకృష్ణ, తుగ్గలి ఫీల్డ్ అసిస్టెంట్ బాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సోంపురం హైస్కూల్లో 80మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు.



**వేపాడ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**మండలం సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వియ్యం పేట పిహెచ్సి వైద్యులు ఆధ్వర్యంలో శుక్రవారం 80మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఆప్తాలమిక్ సి.హెచ్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన 6గురు విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేపడతామని తెలిపారు.ఈసందర్బంగా కంటి వైద్యులు సి.హెచ్ ఈశ్వరరావు మాట్లాడుతూ కంటికి ఎటువంటి గాయాలు తగలకుండా ఎలా జాగ్రత్త పడాలాన్న విషయాన్ని విద్యార్థులకు తెలిపారు.అదేవిదంగా కంటి జబ్బులు రాకుండా విటమిన్ "ఏ" ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తిసుకోవాలన్నారు.అలాగే రక్త హీనత కలగకుండా ఐరన్ పుస్కాలంగా లభించే ఆహారాన్ని తీసుకొని విద్యార్థులు ఆరోగ్యాంగా ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు,ఎం.ఎల్. హెచ్.పి అరుణ్ కుమార్,ఏఎన్ఎం స్వప్నకుమారి,ఆశా కార్యకర్తలు వసంత,శాంతి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు వంద రోజులు







## జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీ వేణి

**అచ్యుతాపురం( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఈ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి పనులను ఇంటింటికి వివరిస్తూ నేడు మడుతూరు గ్రామంలో గోడపత్రికల ఆవిష్కరణ ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీ వేణి ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత సార్వత్రిక ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వ ఏర్పడిన వెంటనే సామాజిక పెన్షన్ల పెంపు నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కొరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల గ్రామ పంచాయతీలకు 14,15 ఆర్థిక సంఘం నిధులు విడుదల, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ఏర్పాటు ప్రభుత్వ పథకాలకు స్వతంత్ర ఉద్యమ నాయకుల పేర్లు ఏర్పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీని జీతాలు అందించడం విజయవాడ వరద బాధితులను స్వయాన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దగ్గరుండి ధైర్యాన్ని కలిగించి వారిని అన్ని విధాలా ఆదుకోవడం గ్రామ స్వరాజ్యం దిశగా ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో పంచాయతీల బలోపేతం దిశగా ఒకేరోజు రాష్ట్రం వ్యాప్తంగా 13326 పంచాయతీల నందు గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డ్ సాధించడం అదేవిధంగా కర్నూలు నందు మంచినీటి లేని గిరిజన తండాకు మంచినీటి అందించడం స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలకు 10000 నుండి 20 వేల వరకు నిధులు విడుదల చేయడం ఇటువంటి అనేక కార్యక్రమాలను ఈ 100 రోజులు పూర్తి చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ ప్రజలందరి ఆశీస్సులతో వచ్చే ఐదేళ్ల కాలమంతా ఈ కూటమి ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని వచ్చే దీపావళి నాటికి ఉచిత సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని ఆమె అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో అచ్యుతాపురం నాలుగు కూడలి విస్తరణ పనులు ఎలమంచిలి శేషు గడ్డ కాలువ పనులు రాంబిల్లి నేవీ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం చర్చలు ప్రతినిత్యం గెలిచిననాటి నుండి గతంలో ఏ ఎమ్మెల్యే లేని విధంగా అచ్చుతాపురం మండల కేంద్రంలో నివాసము ఉంటూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకి భరోసా ఇస్తున్నారు ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా గౌరవ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారి వద్దకు వెళ్లి తమ సమస్యలు చెప్పుకోవచ్చని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివాడ ఆనందరావు సుంకర శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు నీరుకొండ సంతోష్ పట్నాల రమేష్ బలిరెడ్డి శ్రీనివాసరావు తిమ్మాపాత్రుని గోవిందరావు దేశం శెట్టి బాబురావు ఇందల సూరిబాబు నందారపు నారాయణరావు శనివాడ వెంకటరమణ శనివాడ రాంబాబు సాయిన అప్పారావు బలిరెడ్డి పూర్ణ శనివాడ నాగేశ్వరరావు నానిపల్లి చిరంజీవి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వందరోజుల పాలనలో ప్రజలు సంతృప్తి.

## టిడిపి సీనియర్ నాయకులు బర్మా వీరేష్ (అధ్యక్ష).



**తుగ్గలి సెప్టెంబర్ 20 (అఖండ భూమి న్యూస్) :-** వందరోజుల కూటమి పాలనలో ఆరు అద్భుతమైన పనులను చేపట్టి ఇది మంచి ప్రభుత్వమని అనిపించుకుందని టిడిపి సీనియర్ నాయకులు బర్మా వీరేష్ (అధ్యక్ష) అన్నారు.మండలంలోని శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డిఎస్సీతో 16వేల 437టీచర్ పోస్టుల భర్తీకి శ్రీకారం, పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించడం , స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోయడం, రాష్ట్ర వ్యాప్తంగా 175అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం, లాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి రైతులకు మేలు చేయటం, వరద బాధితులను 10రోజుల పాటు బస్సులో ఉండి ప్రజలను చంద్రబాబు నాయుడు కాపాడడం వంటి 8గొప్ప పనులను వంద రోజుల పాలనలో చేయడం శుభపరిణామమన్నారు. అంతేకాకుండా పత్తికొండ ఎమ్మెల్యే కె ఈ శ్యాంబాబు ద్వారా మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం

## ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.




**( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**ఈ కార్యక్రమంను ఉద్దేశించి లిసర్పంచ్ దార్ల ఏరియామాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో ప్రజలు 100%లిసంతృప్తిగా ఉన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రశంసించారు.అనంతరం గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామ నాయకులు గడపగడపకు వెళ్లి 100 రోజులలో జరిగిన అభివృద్ధి మరియు పదకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి సచివాలయ పంచాయత్ సెక్రెటర్ %దీ%, అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆది వెంకటనారాయణ, సచివాలయం సిబ్బంది, %ణ్రా% నాయకులు కే గాలయ్య వై ఏసోబు దూదేకుల కాశయ్య తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు మొక్కలు ఉచితం

## జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ



**వేపాడ ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**మండలంలోని జాకేరు గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల కు గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) స్వచ్ఛంద సంస్థ వారు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి మామిడి, నేరేడు, పనస మొక్కలను శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు పలు రకాల మొక్కలను సిద్ధం చేసామని, ఆసక్తి గలవారు 9391138665 నెంబర్ కు ఫోన్ చేయవచ్చన్నారు. కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.అప్పల స్వామి, వాసవీ క్లబ్ వనితా ప్రాంతీయ కార్యదర్శి వి.సుశీల, కొల్లా పుష్ప రాణి, బొబ్బిలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జాకేరు అంగన్వాడి కేంద్రం పనితీరు భేష్ .

## మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ.



**వేపాడ ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**మండలంలోని జాకేరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా మండల ప్రతేకధికారి లక్ష్మీ నారాయణ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి పట్నాయక్ లు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ఐ.సి.డి.ఎస్ సిబ్బంది ఈనెల 1నుండి 30 వరకు చేపడుతున్న పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పలు రకాల స్టాల్స్ ను సందర్శించి సిబ్బంది పనితీరు భేసుగ్గా ఉందని సిబ్బందిని మెచ్చుకున్నారు.అదే విధంగా కేంద్రంలోని పిల్లల చెప్పే రైమ్స్,పాడిన పాటలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా ప్రత్యేకధికారి మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,తల్లులుకు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు.అలాగే గర్భిణీలు,బాలింతలు,రాగి లడ్డు,బెల్లంతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు,నాయకులు బుద్ధ అప్పలనాయుడు, ఉపాధి ఏపీవో ఆదిలక్ష్మి,ఐసిడిఎస్ సూపర్వైజర్లు గాలి కామేశ్వరి,బి.భాగ్యవతి, అంగన్వాడీ కార్యకర్త కిరణ్ కుమారి,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కొయ్యూరు మంప ఎస్ఐలకు వీడ్కోలు

## అంకితభావంతో పనిచేసిన ఎస్ఐలు

## ఎంపీపీ" బడుగు రమేష్

## " సిఐ "పి వెంకటరమణ"





**కొయ్యూరు అల్లూరి జిల్లా ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**అంకితభావంతో పనిచేసే అధికారులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు కొనియాడారు. బదిలీపై వెళ్తున్న కొయ్యూరు ఎస్సై రాజారావు, మంప ఎస్సై లోకేష్ కుమార్ లతోపాటు ఎన్నికల అనంతరం బదిలీ అయిన మంప ఎస్ ఐ దేముడు, ఇటీవల పదవి విరమణ పొందిన కానిస్టేబుల్ మూర్తిలకు స్థానిక స్టేషన్లో ఆవరణలో వీడ్కోలు సభ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొయ్యూరు ఎస్సై రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించడం కంటే మంప పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించడం ఎంతో కష్టతరమైందన్నారు. మంప స్టేషన్ పరిధిలో గల రేవళ్లు, మంప పంచాయితీలు మినహాయిస్తే యు. చీడిపాలెం, మఠం భీమవరం, బూదరాళ్ల, పంచాయతీలు అత్యంత మారుమూల పంచాయతీలను ఆయా పంచాయతీల పరిధి మారుమూల పలు గ్రామాలకు నేటికి సరైన రహదారి రవాణా సౌకర్యాలు లేవన్నారు. ప్రజా ప్రతినిధులుగా తామే వెళ్లలేని గ్రామాలకు సైతం మంప ఎస్సై లోకేష్ కుమార్ అక్కడ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారిని కొనియాడారు. కొయ్యూరు ఎస్సై రాజారావు, మంప ఎస్సై లోకేష్ కుమార్, ఎస్ఐ దేముడులు తమతో పాటు మండల వాసులతో సాన్నిహిత్యంగా ఉంటూ అంకితభావంతో పని చేశారని పేర్కొన్నారు. అనంతరం కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ ఇరువురు ఎస్ఐల పనితీరుపై రసంస్థలు కురిపించారు మాజీ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి శ్రీరామ్మూర్తి తదితరులు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న అధికారులు తాము పోలీస్ అధికారుల మనే ధర్పాన్ని ప్రదర్శించకుండా ఎల్లప్పుడు మండల వాసులతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు రక్తం మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఎస్సైలు ఉన్నత స్థానానికి ఎదిగి తిరిగి ఇదే మండలానికి రావాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే వారి పని చేసిన కాలంలో ప్రజలతో మమయుతమైన విషయాలను నెంబర్ వేసుకున్నారు అనంతరం అన్ని పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు, సచివాలయ పోలీసులు వ్యాపారస్తులు గ్రామస్తులు ముగ్గురు ఎస్ఐలను హెడ్ కానిస్టేబుల్ లను ఘనంగా సత్కరించారు.

%Printed. Edited, Published and Owned by D. ALIYA SULTANA, Printed from Bismillah Publications at Flot No - IHSDP/69/284, IHSDP, Colony, Joharapuram, Kurnool 518001, AP., Published From Bismillah publications, Edit by MSNANDA, RNINO: BIL/2011/37246, nyayamnews24 @gamail.com., Contact No:94401 91511Printed. Edited, Published and Owned by D. ALIYA SULTANA, Printed from Bismillah Publications at Flot No - IHSDP/69/284, IHSDP, Colony, Joharapuram, Kurnool 518001, AP., Published From Bismillah publications, Edit by MSNANDA, RNINO: BIL/2011/37246, nyayamnews24 @gamail.com., Contact No:94401 91511

## సాగు భూములకు వెళ్ళేదారిని కబ్జా చేసి, ఇల్లు కడుతున్న గిరిజనేతరులు

### తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలి




**కొయ్యూరు అల్లూరి జిల్లా ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు వెళ్లే దారిని కొందరు, బినామీలు అండదండలతో దారి లేకుండా ఇల్లు కడుతున్న గిరిజనేతరుడు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని శుక్రవారం పాడేరు ఐటిడిఏ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని సాగు భూమి రైతులు తెలిపారు ఈ సందర్భంగా సాగు భూముల రైతులు కూడ శ్రీధర్, గాలి జ్యోతి లింగం మాట్లాడుతూ: అల్లూరి జిల్లా పాడేరు మండలం కిండంగి పంచాయితీ, సేరిబయలు గ్రామంలో పంటపొలాలకి వెళ్లేందుకు దారి లేకుండా ఆక్రమించి జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బుంగడ్డ సమీపంలో భవనాలు కడుతున్న వారిపై తక్షణ చర్యలు తీసుకొని సాగు భూములకు వెళ్లేందుకు దారి ఇవ్వాలని అనేకమార్లు ఐటీడీఏ లో ఫిర్యాదులు చేసామన్నారు అయినప్పటికీ రెవెన్యూ అధికారులు వస్తున్నారు కానీ కనీసం న్యాయం చేయకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న వారికి సపోర్ట్ చేస్తున్నారని, ఆరోపించారు కిండంగి రెవెన్యూ వీఆర్వో అండదండలతో , దర్జాగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. సాగు భూములకు దారి ఇవ్వకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్న గిరిజనేతరులపై తక్షణమే చర్యలు తీసుకుని సాగు భూములకు దారి ఇవ్వాలని ,లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలం

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఏ పద్మజ



**యర్రగొండపాలెం(( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 ::**ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఏ పద్మజ,జిల్లా కో ఆర్డినేటర్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పంచాయితీ పరిధిలోని వై కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు సమక్షంలో పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమైన ఆహారం తినడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని అదే కుటుంబం మంచి కుటుంబం సంతోషమైన కుటుంబం ఏర్పాటు చేస్తాయని తెలిపారు.కొర్రలు,సజ్జలు, సామలు,రాగులు వంటి చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల మనిషి ఆరోగ్యమైన జీవితానికి ఉపకరిస్తాయన్నారు.నేడు కుటుంబాలు కలిసి ఉండటం వలన ఆరోగ్యం గురించి సలహాలు,సూచనలు ఇచ్చే పేద్ద వారు లేక ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోలేకపోతున్నారన్నారు.ఉమ్మడి కుటుంబాలే బాగుంటాయని తెలిపారు. ఆనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వీరమ్మ,అంగన్వాడి కార్యకర్తలు నాగమల్లేశ్వరి, పద్మ,షంషాద్,రోజ్ మేరీ,రామసుబ్బమ్మ, రామకుమారి,నసీమ, రమణ,అంజమ్మ, తిరుపాలమ్మ,చంద్రావతి, పార్వతి,ఆశా కార్యకర్త కాశమ్మ,ఆయ త్రీవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన..గడ్డమీదపల్లి రహదారి



**యర్రగొండపాలెం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**యర్రగొండపాలెం నుంచి గడ్డమీదపల్లికి వెళ్లే రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారికి ఇరువైపులా ముళ్ల కంప పెరగడంతో రహదారి మూసుకుపోయి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొంటున్నాయి. ప్రమాదాలు జరిగి ఆసుపత్రుల పాలవుతున్నారు. ముఖ్యంగా ఈ రహదారి గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు అధికంగా తిరుగుతున్నాయి.అంబతే కంప చెట్లు మూసుకొని పోయి రహదారి సక్రమంగా కనిపించకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ప్రయాణించే సమయంలో కంప మండలు కళ్లకు కొట్టుకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా, ఆర్ అండ్ బీ అధికారులు ఈ రహదారికి ఇరువైపులా ముళ్ళ చెట్లను తొలగించకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నర్సిపూడిలో ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సత్యానందరావు.



**ఆలమూరు ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో శుక్రవారం దున్నే స్వామినాయుడు, రాయుడు సతీష్, రాయుడు బాబ్జీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సందర్శించారు. ఈ శిబిరంలో ఉచిత సేవలు అందించిన రామ డెంటల్ కేర్, ఆదర్శ హాస్పిటల్, డాక్టర్ మోహన్ డయాబెటిక్ సెంటర్, గౌతమీ నేత్రాలయ తదితర ఆసుపత్రుల యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందించారు. ఉచిత మందుల మరియు అవసరమైన చికిత్స నిమిత్తం కృషి చేసిన స్వామినాయుడు, సతీష్, బాబ్జీ లను అభినందించడమే కాక భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సలాది నాగేశ్వరరావు, కందిబొట్ల రాంబాబు, చలపతి వెంకటరమణ, లంక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

---

## వైసిపి 100 రోజుల పాలనలో

# అణిచివేతలు కూల్చివేతలే

### కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమం

### మాజీ మంత్రి మణికుమారి రాష్ట్ర నాయకులు సుబ్బారావు, రమేష్ నాయుడు



**జిమాడుగుల ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమ అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వం అని మాజీ మంత్రి మణి కుమారి, తెదేపా రాష్ట్ర నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు రమేష్ నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రతి నాయకుడు ప్రజల వద్దకు వెళ్లి ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలనలో ఎటువంటి సంక్షేమం అభివృద్ధి చేశాము ప్రజలకు వివరించాలని శుక్రవారం జిమాడుగుల మండలం కుంబిడిసింగి, అండంగిసింగి గ్రామాల్లో కార్యకర్తలు సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం ఈ 100 రోజు పాలనలో ఏ విధంగా జరిగిందో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల బత్తిని చేపట్టడం, పింఛన్లు ఒకేసారి 1000 పెంచి 4000 ఇవ్వడం ప్రతినెలా ఒకటో తారీకునే ఉద్యోగులకు జీతాలు పేదాల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు విజయవాడ నగరం వరదల్లో విలవిలలాడుతున్నప్పుడు పది రోజులపాటు బస్సులోనే ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారన్నారు. వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో కూల్చివేతలు అణిచివేతలు కక్ష సాధింపులు తప్ప అభివృద్ధి సంక్షేమం ఎక్కడ జరగలేదని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలోని అభివృద్ధి సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమేలి చిట్టి బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, మాజీ జెడ్పి సైడ్ పర్సన్ వంజంగి కాంతమ్మ, శోభ శ్రీనివాస్, కొండపల్లి పిన్నయ్య, ఎంపిటిసి రామారావు,యువ నాయకులు సురేందర్ సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే ప్రశ్నించండి



### మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

**వేపాడ ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :** ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలు ప్రశ్నించాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ హితవు పలికారు.మండలంలోని జాకేరు గ్రామంలో శుక్రవారం ప్రత్యేకాధికారి సారథ్యంలో గ్రామ సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు, అప్పల నాయుడు దంపతుల అధ్యక్షతన గ్రామ సందర్శన, ఎంపిడిఓ పట్నాయక్ సారథ్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రశ్నించినపుడు అదికారులు ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేయగలుగుతారన్నారు. అలాగే గ్రామ సందర్శన ద్వారా గ్రామంలోని సమస్యలను గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. మండల తహసీల్దార్ సన్యాసి నాయుడు మాట్లడుతూ చెరువులు ఆక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .ప్రభుత్వం త్వరలో ఆదిశగా ఆలోచన చేస్తోందని ఆక్రమణలు గుర్తించి తొలగించడం జరుగుతుందన్నారు. ఎవరైనా చెరువుల ఆక్రమణకు పాల్పడినట్లు గుర్తిస్తే ముందస్తుగా వారే తొలగిస్తే మంచిదన్నారు. ఏఓ యస్వంతరావు మాట్లడుతూ ఈక్రాప్ నమోదు చేయడంలో జిల్లాలో మనమే ప్రథమ స్థానంలో ఉండగా ఈకేవైసీలో మాత్రం 60శాతం పూర్తి చేయటం జరిగిందన్నారు.రైతులు తొందరగా ఈకే వైసీ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. అలాగే ఎంఎల్ హెచ్ పి గమ్య మాట్లడుతూ వారంలో మూడు రోజులు పాటు జాకేరు లోను రెండు రోజుల పాటు కరకవలస, గుడివాడలోను వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యసహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పెద్దలు సలాది వెంకటరమణ, కలవల పల్లి సూరిబాబు, మిల్క్ సొసైటి అద్యక్షుడు కర్రి నరసింహ మూర్తి, స్కూలు కమిటీ ఛైర్మన్ వంగల వాసు దేవరావు, కలవలపల్లి శంకరరావు, సలాది నరేంద్ర, కోలా వీరన్న దొర,ఎలక్ట్రికల్ ఏఈ చప్ప సూరిబాబు, హౌసింగ్ ఏఈ గంటా అప్పల నాయుడు, పంచాయితీ కార్యదర్శి ప్రభుదాస్, వీఆర్వో శ్రీను,సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కు పట్టం కడుతున్న రామ్ భూపాల్ రెడ్డి




**యర్రగొండపాలెం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**విద్యార్థి దశలో కష్టపడి విద్య పట్ల కృషి చేసిన ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితంలో ఉజ్వల భవిష్యత్ కు పునాది వేసుకోగలరు. అటువంటి పునాదులు వేసుకునే కేంద్రాలే విద్యాలయాలు. గత సంవత్సరం మార్చినెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి, ఇంటర్ మొదటి మరియు రెండో సంవత్సరాలలోమొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.రామ్ భూపాల్ రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈరోజు యర్రగొండపాలెం కస్తూర్బా గాంధీ విద్యాలయాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్థిక కారణాలతో విద్యార్థులు మధ్యలో చదువు మానుకోకూడదనే సంకల్పంతో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తున్న రాంభూపాల్ రెడ్డి ఎంతో అభినందనీయులని కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖాధికారులు పి. ఆంజనేయులు, యస్. మల్లు నాయక్ తెలియజేశారు. రైటర్మెంట్ బెనిఫిట్స్ షుమారు 26 లక్షలు ఆడపిల్లల తరుపున డిపోసిట్ చేసి సుకన్య సమృద్ధి యోజన ద్వారా లబ్ధి చేకూర్చి ప్రధాన మంత్రి మన్ననలు పొందిన రామ్ భూపాల్ రెడ్డి అభినందనీయుడు అని కొనియాడారు.కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల దేవి మాట్లాడుతూ విద్యారంగంలో పేద విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రధానమంత్రి గుర్తించిన రాంభూపాల్ రెడ్డి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనకెంతో గర్వకారణం. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు, ప్రశంసా పత్రాలు రాంభూపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు, మరియు ప్రిన్సిపల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం కెజిబివి సిబ్బంది మరియు మండల విద్యాధికారులు రాంభూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## మొక్కలు నాటుదాం...

## పర్యావరణాన్ని రక్షిద్దాం



**వెల్దుర్తి సెప్టెంబర్ 20 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ , వెల్దుర్తి మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్ ల ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛయే సేవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం నందు వెల్దుర్తి పంచాయతీ మరియు చెరుకులపాడు , షో బోయినపల్లి గ్రామాలలో గ్రామ నాయకులతో మరియు మండల నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది మొత్తం వెల్దుర్తి గ్రామం వెల్దుర్తి మండలం నందు 1000మొక్కలు నాటడం జరిగింది. మొక్కలను నాటడం కాదు వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో గంజాయి ని నివారణకే రాజ్మా సబ్సిడీ విత్తనాల పంపిణీ



### రైతులు ఆధునిక పద్ధతిలో సాగు చేపట్టాలి "ఎంపీపీ బడుగు రమేష్"

**కొయ్యూరు అల్లూరి జిల్లా ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**గిరిజన ప్రాంతంలో గంజాయి సాగు నివారించేందుకే సబ్సిడీతో రాజ్మా విత్తనాలు రాష్ట్ర ప్రభుత్వము పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీపీ బడుగు రమేష్ తెలియజేశారు శుక్రవారం కొయ్యూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాజ్మావిత్తనాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ రైతులందరూ సబ్సిడీతో పంపిణీ చేసే విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు పండించిన పంటలను దళారుబారిన పడకుండా అధిక రాబడులు సంపాదించుకోవాలని ఆయన తెలియజేశారు అనంతరం మండల వ్యవసాయ అధికారిని బి ఉమాదేవి మాట్లాడుతూ మండలంలో మర్రివాడ ,బూధరాళ్ల, పంచాయతీల పరిధిలో గాటి ఏరియాలో ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీతో 90 క్వింటాలు రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. రైతులు సకాలంలో విత్తనాలు నాట్లు వేసి అధిక దిగుబడులు సాధించుకోవాలన్నారు ఈ విత్తనాలు పంపిణీకి రైతులు యొక్క పట్టా పాస్ బుక్కులు ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు రెండు పంచాయతీలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ కేసులపై నిర్లక్ష్యం చేయకండి

**చట్టాలను దుర్వినియోగం చేసే కేసులు పెట్టకండి....**

**అధికారులకు సూచనలు...**

**ఎంపీ హరీష్ మాధుర్...**

**ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు....**

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.....**




అమలాపురం( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రా సిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవె న్యూ,పోలీస్ న్యాయవ్యవస్థలు కృషి చేయాలని స్థానిక పార్ల మెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ సూచించారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సీ ఎస్టీ దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమాజంలో ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగకుండా చూడా ల్సిన బాధ్యత చట్టాల పట్ల అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు నిర్దేశిత సమయం 60 రోజుల లో చార్జి సీట్లు దాఖలు చేయా లని ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టుల లో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జర గకుండా జాగ్రత్తలు వహించాల న్నారు.కేసుల సత్వర విచారణ కు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటికప్పుడు తహశీల్దార్లు జారీ చేయాలన్నారు.నిజమైన బాధితులకు న్యాయం జరిగిన ప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవేరుతుందన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు,రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్,న్యాయ రెవెన్యూ శాఖలు సమన్వయం తో పని చేయాలని కోరారు. గతంలో జరిగిన కమిటీ సమా వేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను,ఈ త్రై మాస కాలంలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపి ణీ పురోగతిని సమీక్షించి పౌరు లందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్ఠంగా అమలు చేయాల న్నారు.స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్,చార్జిసీటు నమోదు ప్రస్తుత స్థితిగతులు పురోగతి అంశాల నివేదికలను ఇకపై నియోజకవర్గాల వారీగా రూపొందించి ముందుగా సంబంధిత ఎమ్మెల్యేలకు తెలియజేయాలని తదుపరి ఆ యొక్క కేసుల పట్ల వివరాలు తమకు కూడా తెలిసే అవకాశా లు ఉంటాయని తెలిపారు. తప్పుడు కేసులు విషయంలో ఏయే కారణాలు చేత ఆయా కేసులను తిరస్కరించారో కూడా తెలియజేయాలని స్పష్టం చేశారు.బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విష యంలో జాప్యం జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు.శాంతియుతమైన సామరస్యమైన పౌర జీవనాన్ని పెంపొందించేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాల లో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ పొందేందు కు ఈ చట్టం రూపొందిం చబడింద న్నారు.జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల విచారణ వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, నష్ట పరిహారాలను అందించా లన్నారు.దోషులకు తప్పనిసరి గా శిక్ష పడాలని,అలాగే ప్రేరేపి త కేసులతో చట్టం దుర్విని యోగం కాకుండా చూడాలన్నా రు.లక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని,అదే స్ఫూర్తితో విజి లెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ప్రయోజనక రమైన,నిర్మాణాత్మకమైన సూచనలు,సమీక్షలతో ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ,హక్కుల పరిరక్షణ కొరకు పనిచేయాల న్నారు.ఎస్సీ,ఎస్టీ కేసుల పరి శోధన విచారణ ప్రగతి,విచార ణ,కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశా లపై పోలీస్,రెవెన్యూ అధికారు లతో సమీక్షించారు.ఎస్సీ,ఎస్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ జీవనోపాదులు మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాల ని అధికారులను ఆదేశించారు. పోలీస్ రెవెన్యూ అధికారులు డివిజన్ల వారీగా కేసు నెంబర్ల వారీగా ఎఫ్ఐఆర్ నమోదు, చార్జిషీట్ నమోదు నష్టపరిహారాలు చెల్లింపు,కేసు స్థితిగతు లు న్యాయస్థానాలలో పురోగ తి అంశాలపై సమీక్షించారు. పెండింగ్ కేసుల సత్వర పరి ష్కారానికి అవసరమైన చర్య లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ వి ఆర్ ప్రసాద్,జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వ ర్లు,సాంఘిక సంక్షేమ శాఖ డి.డి పి.జ్యోతి లక్ష్మి దేవి,ఆర్డీవో లు జి కేశవ ర్ధన్ రెడ్డి,ఎస్ సుధా సాగర్,జె వి.వి.సత్యనారాయణ,డీఎస్పీ లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 21-09-2024

## దోర్నాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజుల సందర్భంగా ప్రత్యేక గ్రామసభ



**ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**దోర్నాల పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో ఎన్డీఏ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభ ద్వారా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మ్మెల్సీ అశోక్ బాబు , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ముఖ్య అతిధిగా పాల్గొని ప్రభుత్వం ద్వారా ఈ 100రోజులలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎన్డీఏ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువచేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, ఎంపీపీ , ఎమ్మార్వో , ఎంపీడీఓ,, సర్పంచ్, అన్ని శాఖల అధికారులు, ఎన్డీఏ,కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

## సంక్షోభంలో సంక్షేమం వైపు

## కూటమి ప్రభుత్వం అడుగులు

### అయితాబత్తుల ఆనందరావు..



**ఉప్పలగుప్తం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**సంక్షోభంలోను సంక్షేమం సాధించి వందరోజుల లోనే అభివృద్ధికి రెక్కలు తొడిగిన కూటమి ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేసి ప్రజల మన్నలను పొందిన మంచి ప్రభుత్వమని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు.ఉప్పలగుప్తంలో మధుర ప్రతాప్ గృహం వద్ద కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తయిన సందర్భం గా ఏర్పాటు చేసిన వందరోజు ల పండుగ కార్యక్రమంలో ఆనందరావు పాల్గొని మాట్లా డుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్పటికి సంక్షోభాన్ని ఎదురీడి ప్రజలకవసరమైన పనులను వందరోజులలో చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.వందరోజులలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రణాళికను వివరించారు. త్వరలో పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వడం జరు గుతుందని గృహ నిర్మాణానికి నాలుగులక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వందరోజుల అభి వృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి. టి.సి.దేశంశెట్టి లక్ష్మినారాయణ పెచ్చెట్టి చంద్రమౌళి,మెట్ల రమణబాబు,సర్పంచ్ కడిమి చిన్నవరాజు,పెయ్యల దుర్గా రావు,మధుర సత్యనారాయణ ఆకుల సూర్యనారాయణమూర్తి రవణం మధు,అరిగెల ముసల య్య,రాజులపూడి భీముడు, అధికారులు ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రేపు మర్రిపాలెం లో "ఇది మంచి ప్రభుత్వం "కార్యక్రమం

### ఎమ్మెల్సీ "వేపాడ చిరంజీవి", మాజీ ఎమ్మెల్యే "గిడ్డి ఈశ్వరి" హాజరు

### టిడిపి మండల ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా ( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**రేపు మండలంలో మర్రిపాలెం గ్రామంలో జరిగే ఇది మంచి ప్రభుత్వము కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా ఉత్తరా ంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పాడేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ గిడ్డిఈశ్వరి హాజరవు తున్నారని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు కూటమి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వము కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమానికి మండలంలో ప్రజా ప్రతినిధులు మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన తెలియజేశారు

## స్వచ్ఛభారత్ నిర్మిద్దాం

### - జ్ఞాన భారతి కార్యదర్శి జోహార్ ఖాన్

### - విద్యార్థులచే ప్రతిజ్ఞ





**( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :ఇచ్ఛాపురం :** పరిపూర్ణమైన స్వచ్ఛభారత్ ను నిర్మించడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ పిలుపునిచ్చారు.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హె సేవా క్యాంపెయిన్ -2024 కార్యక్ర మాలను శుక్రవారం పాఠశాలలో ప్రారంభించారు. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా " ప్రతిజ్ఞ" కార్యక్రమాన్ని జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. స్వచ్ఛతకు పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ..పరిశుభ్రత దైవికతను పెంపొందిస్తుందని,ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిసూచించారు. బహిర్గత పరిశుభ్రతతో పాటు ఆలోచనల పరంగా కూడా స్వచ్ఛమైన భావన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు ఉపాధ్యాయులు స్వచ్ఛభారత్ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలనా అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, రాము తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ జయంతికి ముమ్మరంగా ఏర్పాట్లు.



**యస్ రాయవరం( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**అభ్యుదయ కవితా పితామహుడు, కవిశేఖర గురజాడ వేంకట అప్పారావు 162 వ జయంతికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు గురజాడ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గురువారం వారు తెలిపిన వివరాల ప్రకారం మహాకవిగా ప్రసిద్ధి పొందిన గురజాడ జన్మస్థలం అప్పటి బ్రిటీష్ ఇండియా మద్రాసు ప్రెసిడెన్సీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, ఉమ్మడి విశాఖ జిల్లాలోని సర్వసిద్ధి రాయవరం గ్రామంలో 21 సెప్టెంబర్ 1862 లో జన్మించినట్లు తెలిపారు. నేటికి 162 సంవత్సరంమహాకవి జన్మదినంను ఘనంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 20 ,21 తేదీలలో నిర్వహించి ఆ మహనీయుని ఘన చరితను సంస్మరించుకుంటామని ఫౌండేషన్ సభ్యులు బొలిశెట్టి గోవిందు తెలిపారు.

## కోమలి రక్షిత మంచినీటి చెరువుకు మోక్షం

### కోమలి భివృద్ధికి కిషోర్ రెడ్డి





**పిట్టలవాని పాలెం( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలోని కోమలి గ్రామంలో రక్షిత మంచినీటి చెరువుకు తెలుగుదేశం ప్రభుత్వంలో మోక్షం కలిగిందిఅని చెప్పవచ్చు ముఖ్యంగా కోమలి తెలుగుదేశం పార్టీ నాయకులు కలకోటి జి కిషోర్ రెడ్డిబాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ తో రక్షిత మంచినీటి చెరువుపై గతంలో చర్చించారు స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కోమలి రక్షిత త్రాగునీటి చెరువు పై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే పనులు ప్రారంభించాలని కిషోర్ రెడ్డిని ఆదేశించడంతో అయన చెరువులో ఉన్న తోటి కాడ జమ్ము ఇతర మొక్కలను కూలీల సాయంతో పనులు చేపట్టారు దీనితో గ్రామ ప్రజలు కిషోర్ రెడ్డికి కులమతాలు పార్టీలకు అతీతంగా అభినందనలు తెలియజేస్తు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులతో సమీక్ష...



**పాయకరావుపేట మండల( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 :**పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన హోం మంత్రి వంగలపూడి అనిత.సమీక్షలో పాల్గొన పాయకరావుపేట పంచాయితీరాజ్,గ్రామీణ నీటి పారుదలశాఖ, ఎమ్మార్వో ఎండిఓ ,,వివిధ శాఖల అధికారులు. డ్రైనేజీలు, శ్మశానవాటికలు,కల్వర్టలు,రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి. వెంకటనగరం,రాజానగరం తుఫాను రక్షిత భవనాలు మరమత్తులు చేయాలని సూచించిన హోం మంత్రి. అక్రమ ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి వంగలపూడి అనిత.

## బండలాగు పోటీ విజేత కడప వృషభాలు





**క్రిష్ణగిరి( అఖండ భూమి ) సెప్టెంబర్ 20 ::** శ్రీ మాత మారెమ్మ అమ్మవారి జాతర సందర్భంగా నిర్వహించిన సీనియర్ బండలాగు పోటీలో కడప జిల్లా వృషభాలు ప్రతిభ చాటి ప్రధమ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. మండలంలోని పుట్లూరు గ్రామంలో శుక్రవారం రాష్ట్రస్థాయి సీనియర్ బండలాగు పోటీలు జరిగాయి. ఈ పోటీలో 13 జతల వృషభాలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి వృషభాలు మొదటి బహుమతి 70000, రెండవ బహుమతి 60000 మొత్తం 1,30,000 రూపాయల నగదును సొంతం చేసుకొని చరిత్ర సృష్టించాయి. మూడవ బహుమతిని నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పి ఆర్ పల్లె గ్రామానికి చెందిన ఎం నాగయ్య వృషభాలు మూడవ స్థానంలో నిలిచి 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నాయి. అదేవిధంగా నాలుగవ బహుమతి కడప జిల్లా మైదుకూరు టౌన్ కు చెందిన కుర్ర వెంకటేష్ యాదవ్ వృషభాలు నాలుగవ స్థానంలో నిలిచి 40 వేల రూపాయలు దక్కించుకోగా ఐదవ బహుమతి అనంతపురం జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా కు చెందిన వృషభలు 5వ స్థానంలో నిలిచి 30 వేల రూపాయలు నగదు కైవసం చేసుకున్నాయి. గ్రామంలో ఈనెల 15 వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ మాత మారెమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. జాతర ఉత్సవాలలో ఎలాంటి ఈఅవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించిన సీఐ మధుసూదనరావు, ఎస్సై మల్లికార్జున ,వెల్దుర్తి ఎస్ఐ అశోక్ లతోపాటు పోలీసు సిబ్బందికి, జాతర ఉత్సవాలు దిగ్విజయంగా జరిగేందుకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సెప్టెంబర్ 23న బ్లాక్ డే ను పాటిద్దాం




**బెల్లంపల్లి సెప్టెంబర్ 20(అఖండ భూమి ):**కేంద్ర ప్రభుత్వం 2019లో వేతనాలు 2020లో అయ్యర్ కోడ్ ఓ ఎస్ హెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించింది. అంతకుముందున్న 29 కార్మిక చట్టాలన్నీ రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాసింది విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు కొమ్ము కాసింది గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మనం అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తే ఇంకా చేస్తానే ఉన్నాం కావున 2024 సెప్టెంబర్ 23వ తేదీన జరుగు దేశవ్యాప్త బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు కార్యకర్తలు సింగరేణి ప్రాంతం నుండి కూడా కార్మికులు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అదేవిధంగా మీ స్వస్థలాల్లో మీ మీ మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలు పార్లమెంట్ కేంద్రాల్లో కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీతో కలసి ఈ ధర్నాలో పాల్గొనగలరు.హైదరాబాదు నగరంలోని పిఎన్టియుసి నాయకులు కార్యకర్తలందరూ హైదరాబాదులోని శివం టెంపుల్ రోడ్ లో గల సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీసుల వద్ద జరిగే మహాధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మణిరాం సింగ్ గద్దల నారాయణ,బొల్లు మల్లయ్య,ఓ.జీవరత్నం, తలారి రాజు,కొంచెం భూపతి, ఎండి.హసన్,సిహెచ్ రమేష్, గంగాధర్ గౌడ్,గార్లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

## క్యూఆర్ కోడ్ ని సద్వినియోగం చేసుకోండి..




### ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్..

### ప్రయాణికుల కోసమే డిజిటల్ లావాదేవీలు..

### ఆర్టీసీ సేవలన్నీ ఒకే చోట..

### అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి సహకరించండి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 20 (అఖండ భూమి):** ఆర్టీసీలో ప్రయాణించే వారు ప్రభుత్వం తీసుకొచ్చిన బృహత్తర క్యూ ఆర్ కోడ్. డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. టిక్కెట్టుకు సరిపడా చిల్లర లేక చాలా ఇబ్బందులకు చెక్ పెడుతూ. ఆర్టీసీ సేవలను బలపరుస్తూ అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తల కోసం యాప్ ను ప్రవేశపెట్టిందని స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### స్కాన్ చేస్తే పది యాప్ ల ద్వారా ఆర్టీసీ సేవలు ఇలా..

ఆన్లైన్ బస్ టికెట్స్ బుకింగ్. వెబ్సైట్. గమ్యం యాప్. ఆన్లైన్ బుకింగ్ యాప్.

ఇన్ స్టాగ్రామ్. ఎక్స్. యూట్యూబ్. ఫేస్బుక్. వాట్సప్ ఛానల్. గమ్యం యాప్ మనం ప్రయాణించాల్సిన బస్సు ఎక్కడుందో తెలుసుకునేందుకు. గమ్యాన్ని ఎప్పుడు చేరుకుంటామో చూపుతుందని. ఆండ్రాయిడ్. ఐ ఓ ఎస్ వినియోగదారులకు ఉపయోగపడేలా వేర్వేరు రకాల యాప్ సర్వీసులు ఒకే చోట చేశారనీ. ఏది అవసరమైతే దాన్ని ఎంచుకుంటే సరిపోతుందని. మెయిల్ ఐడి పాస్వర్డ్ సాయంతో ఒకసారి మన వివరాలు పొందుపరిస్తే ఎక్కడైనా వినియోగం సులభతరం అవుతుందని. ఈ కొత్త విధానంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆర్టీసీ ప్రయాణికులు ఈ యాప్ లను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి సహకరించాలని డిపో మేనేజర్ రవికుమార్ కోరారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(అఖండభూమి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమూద్ ఖాన్.ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ...గతంలో కేటాయించిన కుట్టు మిషన్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని కోరడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని మన జిల్లాలో ఆలస్యం అయిందని తెలియజేశారు.నిజమైన అర్హులను గుర్తించి వారికి పంపిణీ చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే కుట్టుమిషన్లను త్వరలోనే నిజమైన అర్హులకు గుర్తించి అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా,జిల్లా మైనార్టీ సెక్రటరీ గౌస్ పాషా, కొత్తగూడెం టౌన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అక్బర్,చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు గోరే బాబు, భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీమ్,బూర్గంపహాడ్ మండలం యూత్ నాయకులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# 44వ వార్డు ప్రజలకు వంట గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణి

## ఆరు గ్యారంటీ ల అమలు లో భాగంగా %=౦%.500 కే సిలిండర్

## ప్రజా ప్రభుత్వం రాకతో పదేండ్ల నిరంకుశ పాలనకు చరమగీతం...

## కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్



**సూర్యాపేట, సెప్టెంబర్ 20(అఖండభూమి):** స్థానిక 44వ వార్డులోని రేషన్ దుకాణం వద్ద సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి, మాజీ మంత్రి వర్యులు శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను స్థానిక కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ గారు అందచేశారు, ఈరోజు సందర్బంగా వారు మాట్లాడుచూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ప్రకటించిన ఆరు గ్యారంటీ ల అమలులో భాగంగా ప్రజా ప్రభుత్వం 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల వద్ద పత్రాలు పొందవచ్చని తెలిపారు..ఇట్టి కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఇస్రర్ అహ్మద్, మన్సూర్ అహ్మద్,గాలి కృష్ణ,అక్కినేపల్లి సత్యనారాయణ, కందిబండ కోటేశ్వరరావు,మిట్టపల్లి రామకృష్ణ,%ఞా%లు పద్మ, అంగన్వాడీ టీచర్ శ్యామల మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు.

# మర్కల్ గ్రామంలో సచ్చత కార్యక్రమం పై విద్యార్థినుల అవగాహన




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(అఖండ భూమి):** మర్కల్ గ్రామంలో స్వచ్ఛ-హేయ్-సేవ కార్యక్రమంలో భాగంగా మూడు, నాల్గు రోజులపాటు నిర్వహించిన ర్యాలీలో యాభై మంది విద్యార్థులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రావణి, ఉదయిని ,అధ్యాపకులు మరియు మర్కల్ గ్రామ కార్యదర్శి స్రవంతి పాల్గొని మర్కల్ గ్రామంలోని పబ్లిక్ ఏరియా మరియు బస్టాప్, టీ షాపుల పరిసరాల నుండి అన్ని ప్లాస్టిక్ వస్తువులను తొలగించి, 8 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విజయవంతం చేసారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి విద్యార్థులకు అవగాహన.




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (అఖండ భూమి):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అందరూ టి సెట్ అప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, శుక్రవారం కామారెడ్డి డిగ్రీ కళాశాల లొ పోలీసు కళాబృందం వారు కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమములో షీ టీం, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ గురించి, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 కు కాల్ చేసి వినియోగించుకోవాలని చెబుతూ అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు గురించి తెలిపారు. ప్రతి మహిళ ఫోన్ నందు టి సేఫ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఇది మహిళలకు చాలా అత్యవసరమైనదని తెలుపడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి కళాబృందం సభ్యులు, సాధన శాఖ సభ్యులు, షీ టీం సభ్యులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ , ఉమెన్ ఎంపవర్ మెంట్ శాఖ అధికారిని శారద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (అఖండ భూమి):** కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నిలుస్తున్నారు.కామారెడ్డి పట్టణానికి చేందిన పి. రవి కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే ఈ విషయాన్ని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రవి కి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**భద్రాచలం,సెప్టెంబర్ 20(అఖండ భూమి):** ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ డిసి జనార్దన్ రెడ్డి ఏసి గణేష్ ఆదేశాల మేరకు కూనవరం రోడ్డులోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ బృందం వాహన తనిఖీలలో ఒరిస్సా నుంచి రాజస్థాన్ కి కారులో ముఖేష్ మిర్ధ, గుజ్జర్ శ్రీరామ అను ఇద్దరు వ్యక్తులు 45.170 కేజీల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, హనుమంతరావు, వెంకట్, విజయ్ కుమార్ పాల్గొన్నారు. రెండు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం నిత్యం పోరాడేది టీఎస్ జేప మాత్రమే




**సెప్టెంబర్ 20(అఖండభూమి):** శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ప్రధాన కార్యాలయంలో మహాసభకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరన పాల్గొని మాట్లాడిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టు సంక్షేమం కోసం అహర్నిశలు పోరాటం చేసేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ మాత్రమే అని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవంబర్ 25వ తారీకున హైదరాబాదులో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టు సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్ర మహాసభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ అత.

# వరదల వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## కేంద్రం తక్షణమే 10 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి..

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు...

**సూర్యాపేట, సెప్టెంబర్ 20(అఖండభూమి):** కేంద్ర ప్రభుత్వం వరదల వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం సాయంగా 10, వేల కోట్లను ప్రత్యేక ప్యాకేజీగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించి ఏవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వరదలు వలన పంట పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు, ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు 50 వేల రూపాయలు, నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులు ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున, ఇసుక మెటల్ పెట్టిన పొలాల రైతులకు అదనంగా 10 వేల రూపాయలు, ముంపునకు గురైన ఇండ్లు సామాన్లు తడిసిన కుటుంబాలకు 20వేల రూపాయల తక్షణ సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించి వరదలకు దెబ్బతిన్న కాలువలు చెరువులు రోడ్లు, గుండ్లు పడిన వాటినే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదలు వచ్చి 20 రోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు జరిగిన నష్టాన్ని అంచనా వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లవుల రాములు, అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు,




మేకల శ్రీనివాస్, ఎల్లంల యాదగిరి, ధూళిపాల ధనంజయ నాయుడు, కంబాల శీను, బద్దం కృష్ణారెడ్డి మండవ వెంకటేశ్వర్లు, ఎస్కే లత్తు, దేవర మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు రేమిడాల రాజు, ఏ ఐ టి యు సి నాయకులు జడ శ్రీనివాస్, దంతాల రాంబాబు, ఖమ్మంపాటి రాము, తొట్ల ప్రభాకర్ రేగట్టి లింగయ్య, ప్రభాకర్, ఎండి పాషా, మహిళా నాయకురాలు లక్ష్మీ, కోటమ్మ , జానయ్య , ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లాలో 351

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్20:** (అఖండ భూమి): కామారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లాలో 351 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై శు క్రవారం కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐకెపి ఆధ్వర్యంలో 23, సహకార సంఘాల ఆధ్వర్యంలో 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వానకాలం అక్టోబర్ రెండో వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చెప్పారు. ముందస్తుగా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని పేర్కొన్నారు. జిల్లాలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ.2203, సాధారణ కామన్ గ్రేడ్ కు క్వింటాల్ కు ధర రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు. గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, టార్పాలినులు సిద్ధం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీటి వసతి, టెంటు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్డి ఓ సురేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, సివిల్ సప్లై మేనేజర్ రాజేందర్, సహాయ సివిల్ సప్లై అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి సి ఓ రామ్మోహన్, ఎల్డిఎం రవికాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం కామారెడ్డి చే జారీ చేయనైనది.

# మల్లన్నసాగర్ వద్ద బీఆర్ఎస్ బృందం ప్రత్యేక పూజలు



**సెప్టెంబర్ 20(అఖండభూమి):** మల్లన్నసాగర్ లో 21 టీఎంసీల నీళు నిల్వ ఉన్నాయి. నిండుకుండలా మల్లన్నసాగర్ను చూసి కడుపునిండిందికాళేశ్వరం మునిగింది, కొట్టుకుపోయిందని వాళ్లకి.మల్లన్నసాగర్ లోని జలాలే చెంపపెట్టు లాంటి సమాధానంకాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని.కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేశారుకాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేశారు నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతేమల్లన్న సాగర్లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయిందని, లక్ష కోట్లు వృథా అయ్యాయని దుష్ప్రచారం చేసిన కాంగ్రెసోళ్లకు చెంపపెట్టు లాంటి సమాధానం.

# భద్రాద్రి కలెక్టరేట్ ముందు బీసీల ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 20(అఖండభూమి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం బీసీల పితామహుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీల కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని అలాగే హైకోర్టు తీర్పును అనుసరించి మూడు నెలల్లో కుల గణన చేయించాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది బీసీలు స్వతంత్రంగా కలెక్టరేట్ వద్ద ధర్నాకు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ పాల్గొని బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన బీసీ డిక్లరేషన్ అమలు పరచాలని బిసి కులగలను చేయాలని 42 శాతం స్థానిక సంస్థలు ఎన్నికల్లో రిజర్వేషన్ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి బి.ఎస్.పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులు అంకినీడు ప్రసాద్,గుమలాపురం సత్యనారాయణ,మునీలా జయమ్మ,రామాచారి, తాళ్లూరు సత్యనారాయణ,పూసల సంఘం నాయకులు పొదిల సర్వేష్,ముదిరాజ్ సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, ఉపేందర్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# అద్దె భవనాలలో అంగన్వాడీ కేంద్రాలు,హెల్త్ సెంటర్లు



**సారపాక, సెప్టెంబర్ 20(అఖండభూమి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పరిధిలోగల గాంధీనగర్ లో సుమారు 9 అంగన్వాడీ కేంద్రాలున్నాయి కానీ శాశ్వత అంగన్వాడి భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నామని అలాగే గాంధీనగర్ లో ఉన్న హెల్త్ సెంటర్ కూడా అద్దె భవనమేనని హెల్త్ సెంటర్కు కూడా పర్మినెంట్ భవనం కావాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు.ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ... పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లి అంగన్వాడీల కొరకు మరియు హెల్త్ సెంటర్ స్థలాలు మరియు భవనాల కొరకు ఆయనకు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటం వెంకటరామిరెడ్డి, ప్రభాకర్,చిరంజీవి,లాలయ్య,రఘు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి సెలక్షన్స్



**తిరుమలగిరి సెప్టెంబర్ 20(అఖండభూమి):** తిరుమలగిరి మండలం నూతన తహసిల్దార్ గా బాసెట్టి హరిప్రసాద్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా జాఫర్గఢ్ మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహించిన ఆయన ప్రమోషన్ పై తహసిల్దార్ గా తిరుమలగిరి మండలానికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులం, ఆదాయ ధ్రువపత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.

# నేడు తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

## ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు మడావి.వెంకటేష్ పిలుపు

## ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కు ఆదివాసి సేన సంపూర్ణ మద్దతు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 20అఖండ భూమి):** ఆదివాసీ మహిళపై అత్యాచారయత్నం, హత్యాయత్నానికి నిరసనగా నేడు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు మడావి.వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ బంద్ కార్యక్రమంలో ఆదివాసి సేన అనుబంధం సంఘాలైన ఆదివాసి గ్రామ పటేల్ల ఫోరం, ఆదివాసి మహిళ సేన,ఆదివాసి విద్యార్థి సేన, ఆదివాసి రైతు సేన మరియు ఆదివాసీ కార్మిక సేన నాయకులు,కార్యకర్తలు మరియు ఆదివాసి సేన కుటుంబ సభ్యులందరూ మీ మీ ప్రాంతాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...

# ఇంక్లైన్ జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో స్వచ్ఛత సేవ క్యాపెన్









**బెల్లంపల్లి సెప్టెంబర్ 20(అఖండ భూమి):**బెల్లంపల్లి పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వ%శీ% సెప్టెంబర్ 15నుండి అక్టోబర్ 2వరకు ప్రవేశపెట్టిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా. శుక్రవారం రోజున బెల్లంపల్లి నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీలోని జెడ్ పీ పీ హెచ్ ఎస్ పాఠశాలలో మున్సిపల్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొని స్కూల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్,పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడు తూ..మన చుట్టుపక్కల ఉన్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రంగా ఉంచుడం వల్ల మన దగ్గరకు ఎలాంటి కీటకాలు,దోమలు, మన దరి చేరకుండా ఉంటాయని,అలాగే మనం అనారోగ్యానికి గురికాకుండా ఉంటామని అన్నారు.అనంతరం అందరి తో ఈ కార్యక్రమానికి సంబందించిన ప్రమాణం చేపించారు.ఈ కార్యక్రమం మన పాఠశాలలో పెట్టినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు...

# చెత్త పేరుకుపోయి కంపు కొడుతున్న 36వ. వార్డు..?

## వార్డుపై మున్సిపల్ అధికారుల చిన్న చూపు ఎందుకు..?

## మున్సిపల్ చెత్త బండ్లు రాకపోతే పన్నులు చెల్లించమంటున్న వార్డు ప్రజలు..?








**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 20 (అఖండ భూమి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 36వ. వార్డులో మున్సిపల్ చెత్త సేకరణ ట్రాలీలు రాక విపరీతమైన చెత్త పేరుకుపోయి కంపు కొడుతుంది. పందులు. దోమలు స్వైర విహారం చేస్తుండడంతో కాలనీ ప్రజలు రోగల బారిన పడుతున్నారు. చెత్త బండ్లు రాకపోవడంతో వార్డు ప్రజలు ఇళ్లలో పేరుకుపోయిన చెత్త గోల్ బంగ్లా మెట్ల మార్గంలో వెళ్లే సిద్దిలగుట్ట ఎక్కే దారిలో వేస్తుండడంతో విపరీతమైన చెత్త పేరుకుపోవడంతో మహిళలు మాట్లాడారు మున్సిపల్ చెత్త బండ్లు ఎందుకు రావడం లేదని. మేము పన్నులు చెల్లించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. వార్డుకు చెత్త బండ్లు రాకపోవడంతో కౌన్సిలర్ రమేష్ తో బాధలను చెప్పుకుంటే రమేష్ మున్సిపల్ అధికారులకు ఫోన్లో చెప్పిన పట్టించుకోకపోవడంతో ఆగ్రహించి మంగళవారం ట్రాలీ అద్దాన్ని పగలగొడితే మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ పై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు 36వ. వాడుకో చెత్త బండను పంపించాలని. అలాగే కౌన్సిలర్ రమేష్ పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని. లేనిపక్షంలో మున్సిపల్ కు పండులు చెల్లించేది లేదని మహిళలు తీర్మానించినట్లు చెప్పారు.

అఖండ భూమి

శనివారం 21-09-2024

# అక్కడ రాశీ చాలా బిజీ గురూ!



టాలీవుడ్

కోలీవుడ్..బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసిందే. తొలుత బాలీవుడ్ లోనే లాంచ్ అయినా అక్కడ కలిసి రాకపోవడంతో టాలీవుడ్ కి వచ్చింది టాలీవుడ్ టూ కోలీవుడ్..బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసిందే. తొలుత బాలీవుడ్ లోనే లాంచ్ అయినా అక్కడ కలిసి రాకపోవడంతో టాలీవుడ్ కి వచ్చింది. అటుపై కొన్నాళ్ల పాటు ఇక్కడ అమ్మడు బాగానే రాణించింది. కానీ సక్సెస్ లు కన్నా వైఫల్యాలే ఎక్కువ కనిపిస్తాయి. అటుపై కోలీవుడ్ లో కూడా ఇదే తరహా జర్నీని కొనసాగించింది. అందం..అభినయంతో అవకాశాలు అందుకుంది తప్ప! విజయాలు ఎన్ని అంటే? చెప్పలేని సన్నివేశమే ఎదురవుతుంది. రెండేళ్ల క్రితం వరకూ అమ్మడు జర్నీ ఇలాగే సాగింది. అయితే ఇప్పుడు ట్రయాంగిల్ స్టోరీని తెరపైకి తెచ్చింది. ఏ భాషని వదలకుండా మూడు భాషల్లోనూ సినిమాలు చేయడం ప్రారంభించింది. అవకాశం చిన్నదా..పెద్దదా? అన్నది పక్కనబెట్టి ముందు కమిట్ అయిపోతుంది. గత ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల ముందుకు రాని రాశీఖన్నా కొత్త ఏడాది లో మాత్రం బాగా జోరు పెంచినట్లే కనిపిస్తుంది. మిగతా రెండు భాషలకంటే హిందీలో ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవలే – యోధ– సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది.– అమ్మ కోసం హీరోయిన్ గా ఆ బ్యూటీ! కానీ ఫలితం ఆశించిన విధంగా రాలేదు. గోద్రా రైలు దహనకాండ నేపథ్యంలో తెరకెక్కిన – ది సబర్మతి రిపోర్ట్– లోనూ నటించింది. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. విక్రాంత్ మాస్సే ఇందులో హీరోగా నటించాడు. అలాగే – టీఎమ్ ఈ– అనే మరో సినిమాలో కూడా నటించింది. ఈ రెండు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాయి. వీటిని అమ్మడు సోషల్ మీడియాలో బాగానే ప్రచారం చేస్తోంది. ఏ తెలుగు సినిమాని....తమిళ సినిమాని ప్రచారం చేయనంతగా ప్రత్యేకంగా దృష్టి పెట్టి మరీ తన వ్యక్తిగత ఖాతాల ద్వారా ప్రచారం చేస్తోంది. ఇంకా హిందీలో మరో మూడు సినిమాలకు కమిట్ అయిందని సమాచారం. వాటి అవివరాలు త్వరలోనే రివీల్ చేయనుందిట. తెలుగు..తమిళ్ లో ఓ రెండు సినిమాలు చేస్తోంది. కానీ వాటిని ఎక్కడా ప్రచారం చేయలేదు. దీన్ని బట్టి రాశిఖన్నా దృష్టంతా బాలీవుడ్ సినిమాలపైనే ఉందని మరోసారి స్పష్టమవుతోంది.

# బాబోయ్ అది నా వల్ల కాదన్నాడు

శృతి మల్టీ ట్యాలెంటెడ్ హీరోయిన్ శృతి హాసన్ ఇనిమెల్ అనే సాంగ్ తో రేపు అంటే మార్చి 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది మల్టీ ట్యాలెంటెడ్ హీరోయిన్ శృతి హాసన్ ఇనిమెల్ అనే సాంగ్ తో రేపు అంటే మార్చి 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ పాటకు మ్యూజిక్ ను అందించింది శృతి హాసన్ అవ్వడం విశేషం. అంతే కాకుండా కమల్ హాసన్ ఈ పాటను నిర్మించడంతో



పాటు సాహిత్యం అందించడం మరింత ప్రత్యేక విషయం. ఇక ఈ పాటలో శృతి హాసన్ తో పాటు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ నటించాడు. మొదటి సారి ఈ స్టార్ దర్శకుడు కెమెరా ముందుకు వచ్చాడు. ఇన్నాళ్లు కెమెరా వెనుక ఉన్న ఈయన ఈ పాటతో కెమెరా ముందుకు రావడంతో అందరి దృష్టి ఈ పాట పై ఉంది. తాజాగా ఈ మ్యూజికల్ వీడియో గురించి శృతి హాసన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ఈ పాటను మేము లోకేష్ తో చేయాలి అనుకున్నప్పుడు మొదట ఆయన నటించేందుకు నో చెప్పాడు. నాతో పాటు పాటలో కనిపించేందుకు ఆయన మొదట బాబోయ్ నా వల్ల కాదు అన్నాడు. పాట యొక్క కాన్సెప్ట్ మరియు సాహిత్యం విన్న తర్వాత ఇతర విషయాలను ఆయనకు వివరించిన తర్వాత నాతో కలిసి నటించేందుకు ఓకే చెప్పాడు. తప్పకుండా ఈ పాట ప్రేక్షకులను అలరిస్తుంది. లోకేష్ లో మంచి నటుడు ఉన్నాడు. ఆయన ముందు ముందు నటుడిగా రాణించాలని కోరుకుంటున్నాను అని కూడా శృతి హాసన్ వ్యాఖ్యలు చేసింది.

# ఇంతకు మించి దిగజారకండి ప్లీజ్!



సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల గురించి రకరకాల పుకార్లు షికార్లు చేస్తూ ఉన్నాయి సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల గురించి రకరకాల పుకార్లు షికార్లు చేస్తూ ఉన్నాయి. చిన్న విషయాన్ని కూడా చాలా పెద్దగా చేసి చూపించి పుకార్లు అల్లేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ సోషల్ మీడియా కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలి వార్తలను ప్రచారం చేయడమే పనిగా కొంత మంది సోషల్ మీడియాలో పని చేస్తున్నారు. వారందరికి సీనియర్ హీరోయిన్ మీనా సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆమె గురించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో మరియు కొన్ని మెయిన్ స్ట్రీమింగ్ మీడియాలో కూడా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పంజా బ్యూటీ బికినీ షో భర్తను కోల్పోయిన మీనా ప్రస్తుతం ఒక హీరోతో రిలేషన్ లో ఉందనేది ఆ పుకార్ల సారాంశం. ఆమె రెండో పెళ్లి కి సిద్దం అవుతుంది అని కూడా గత కొన్ని రోజులుగా ఎవరికి ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయమై ఆమె చాలా సీరియస్ గా స్పందిస్తూ అసహనం వ్యక్తం చేసింది. మీనా మాట్లాడుతూ... డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతారా? సోషల్ మీడియాలో కొందరు రోజు రోజుకు దిగజారి ప్రవర్తిస్తున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఊహించేసుకుంటూ కథనాలు అల్లుతున్నారు. ఇంతకు మించి దిగజారకుండా ఉంటే మంచిది అంటూ ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం తాను సింగిల్ మదర్ గానే ఉన్నాను. దేశంలో ఎంతో మంది ఒంటరి మహిళలు ఉన్నారు. ప్రస్తుతం నా తల్లిదండ్రులు, కూతురు భవిష్యత్తు నాకు ముఖ్యం. 2022 లో మీనా భర్త విద్యాసాగర్ మృతి చెందారు. ఆయన మృతి చెందిన సమయంలో కూడా మీనా గురించి సోషల్ మీడియాలో కొందరు తప్పుడు రాతలు రాశారు. ఒంటరి మహిళ పై ఇలాంటి రాతలు ఏమాత్రం సబబు కాదని ఆమె అభిమానులు కూడా మద్దతుగా నిలుస్తున్నారు.

# స్టార్ హీరో రెండు నెలల్లో రెండు...!

తమిళ స్టార్ హీరో విక్రమ్ ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో విజయాలను ప్రేక్షకులకు అందించడంలో విఫలం అవుతున్నాడు తమిళ స్టార్ హీరో విక్రమ్ ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో విజయాలను ప్రేక్షకులకు అందించడంలో విఫలం



అవుతున్నాడు. అయినా కూడా ఆయన సినిమాల కోసం తమిళ నాట ఎదురు చూసే వారు ఇతర భారీగానే ఉంటారు అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం విక్రమ్ హీరోగా పా రంజిత్ దర్శకత్వంలో రూపొందుతున్న తంగలాన్ సినిమా విడుదల కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విభిన్న చిత్రాల దర్శకుడు పా రంజిత్ దర్శకత్వంలో రూపొందిన తంగలాన్ ను సమ్మర్ కానుకగా విడుదల చేయబోతున్నారు. ఎన్నికల హడావుడి మరియు విషయాలపై ఒక స్పష్టత వచ్చిన తర్వాత అంటే మే నెలలో సినిమాను విడుదల చేయాలని దర్శకుడు పా రంజిత్ ప్లాన్ చేస్తున్నాడట. తంగలాన్ సినిమా కంటే ముందే విక్రమ్ నటించిన పాత సినిమా ధ్రువ నక్షత్రం సినిమా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చాలా ఏళ్లుగా వాయిదాలు పడుతూ వస్తున్న ధ్రువ నక్షత్రం సినిమా ను ఎట్టకేలకు విడుదలకు సిద్ధం చేశారు. ఆ మధ్య విడుదల తేదీని ప్రకటించి రిలీజ్ కు ప్రమోషన్ కూడా చేశారు. కానీ చివరి నిమిషంలో కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా ఏప్రిల్ 11న ఈ సినిమాను విడుదల చేసేందుకు గాను రెడీ అవుతున్నట్లుగా దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ పేర్కొన్నాడు. ఇదే కనుక నిజం అయితే ఏప్రిల్ లో విక్రమ్ ధ్రువ నక్షత్రం సినిమాతో రాబోతుండగా, మే నెలలో తంగలాన్ సినిమాతో రాబోతున్నాడు. రెండు నెలల్లో రెండు సినిమాలతో విక్రమ్ రాబోతున్నాడు. రెండు సినిమాలతో ఫ్యాన్స్ కి విక్రమ్ హిట్ ఇచ్చేనా చూడాలి.

# 'సాహో' శ్రద్ధకు పెళ్లి బాజాలు?



ఆ తర్వాత శ్రద్ధా పూర్తిగా హిందీ చిత్రసీమకే పరిమితమైంది. సాహో లాంటి భారీ పాన్ ఇండియా చిత్రంలో నటించింది శ్రద్ధా కపూర్. సౌత్ అంతటికీ ఈ సినిమాతోనే పరిచయమైంది. కానీ ఆ సినిమా అనూహ్యంగా ఫ్లాపైంది. ఆ తర్వాత శ్రద్ధా పూర్తిగా హిందీ చిత్రసీమకే పరిమితమైంది. ఇక సినిమాలతో కంటే



ఈ భామ వ్యక్తిగత, ప్రయివేట్ ఎఫైర్లతోనే ఎక్కువగా చర్చల్లో నిలుస్తోంది. ఇప్పుడు శ్రద్ధా కపూర్ తన సహ తారలు రకుల్ ప్రీత్ సింగ్ .. పరిణీతి చోప్రా అడుగుజాడలను అనుసరిస్తున్నట్లు కనిపిస్తోందని ముంబై మీడియా కథనాలు అల్లుతోంది. ఎందుకంటే శ్రద్ధా త్వరలో వివాహం వైపు అడుగులు వేస్తోంది. పెళ్లి ఊహాగానాలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాకానీ, ఇటీవలి కథనాల ప్రకారం... శ్రద్ధా కపూర్ – రాహుల్ మోడీ తమ రిలేషన్‌షిప్ గురించి మరింత స్పష్టతతో ఉన్నారని కథనాలొస్తున్నాయి.వాస్తవానికి ఇరువైపులా కుటుంబాలు తమ పిల్లల సంబంధం పురోగతితో సంతృప్తి చెందుతున్నాయని ఊహాగానాలు సాగుతున్నాయి. దీని అర్థం శ్రద్ధా – రాహుల్ తమ సంబంధాన్ని అధికారికంగా మార్చుకునే చివరి అంకంలో ఉన్నారని.. శ్రద్ధ త్వరలో నిజ జీవితంలో పెళ్లికూతురుగా మారే అవకాశం ఉందని దీని అర్థం.. అంటూ ముంబై మీడియాలు కథనాలు అల్లుతున్నాయి. హిందుస్థాన్ టైమ్స్‌లో కథనం ప్రకారం.. రణబీర్ కపూర్ నటించిన 'తు ఝూతి మే మక్కర్' సెట్స్‌లో కలుసుకున్న శ్రద్ధా కపూర్– రాహుల్ మోడీ మధ్య బంధం ధృఢంగా కొనసాగుతోందని తెలుస్తోంది. అనంత్ అంబానీ– రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్ వేడుకల కోసం జామ్‌నగర్‌కు బయలుదేరినప్పుడు విమానాశ్రయంలో ఇద్దరూ కలిసి కనిపించారు. ఆ ఇద్దరూ కలిసి ఫోటోగ్రాఫర్లకు ఫోజులిచ్చేందుకు వెనుకాడకపోవడానికి కారణం.. వారు ఒకరితో ఒకరు చాలా సౌకర్యంగా ఉన్నారు. శ్రద్ధా, రాహుల్‌ల రిలేషన్‌షిప్ విషయంలో ఇరు కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని కూడా ఇటీవల కొన్ని కథనాలు చెబుతున్నాయి. అయితే వీరిద్దరూ త్వరలో తమ సంబంధాన్ని అధికారికంగా ప్రకటించడానికి ప్లాన్ చేయడం లేదు. పబ్లిక్‌గా కలిసి కెమెరాలకు చిక్కుతున్నపుడు జాగ్రత్తగా ఉండనప్పటికీ రాహుల్ –శ్రద్ధా ఇద్దరూ చాలా ప్రైవేట్ వ్యక్తులు కాబట్టి వారు ఇప్పటికీ తమ సంబంధాన్ని ప్రైవేట్‌గా ఉంచుతున్నారు. బహుశా కత్రినా కైఫ్ – విక్కీ కౌశల్ అడుగుజాడలను శ్రద్ధా – రాహుల్ కూడా అనుసరిస్తున్నారని అనుకోవచ్చు. కత్రినా– విక్కీ లాగా, శ్రద్ధ – రాహుల్ పెళ్లికి ముందు తమ సంబంధాన్ని అధికారికంగా ప్రకటించకపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తన గత ఇంటర్వ్యూలలో శ్రద్ధా తను ఎప్పుడు పెళ్లి చేసుకున్నా తన భాగస్వామి తనలాగే గోప్యంగా ఉండని వాడే అయి ఉండాలని పేర్కొంది. ఎట్టకేలకు శ్రద్ధా తన తెలివితక్కువతనానికి సరిపోయే వ్యక్తిని కనుగొన్నట్లు తెలుస్తోందని ముంబై మీడియా సన్నిహిత కథనం రాయడం ఆసక్తిని కలిగించింది.

# డబుల్ ఇస్మార్ట్ ఇంత సీక్రెట్ ఎందుకో..?




రామ్ పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ కాగా ఆ హిట్ ని రిపీట్ చేసేందుకు అదే సినిమా సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తో వస్తున్నారు రామ్ పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ కాగా ఆ హిట్ ని రిపీట్ చేసేందుకు అదే సినిమా సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తో వస్తున్నారు. రామ్ స్కంద తర్వాత చేస్తున్న డబుల్ ఇస్మార్ట్ తో మరోసారి పూరీ తన మ్యాడ్నెస్ చూపించాలని ఫిక్స్ అయ్యాడు. అందుకే ఈ సినిమాను ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో విలన్ గా సంజయ్ దత్ ని తీసుకున్నప్పుడే పూరీ పెద్ద స్కెచ్ వేశాడని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. డబుల్ ఇస్మార్ట్ లో యాక్షన్ సీన్స్ అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అందుకే పూరీ రాం ఇద్దరు డబుల్ ఇస్మార్ట్ మీద సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. సినిమా టార్గెట్ మిస్ అవ్వకూడదనే ఉద్దేశంతో రిలీజ్ డేట్ విషయంలో కంగారు పడనవసరం లేదని అనుకున్నారు. అందుకే మార్చి 8న రిలీజ్ చేయాల్సిన సినిమాను సమ్మర్ తర్వాత రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. అంతా బాగానే ఉంది కానీ డబుల్ ఇస్మార్ట్ లో హీరోయిన్స్ ఎవరన్నది మాత్రం రివీల్ చేయలేదు. ఇస్మార్ట్ శంకర్ లో నిధి అగర్వాల్, నభా నటేష్ ఇద్దరు సినిమాకు కావాల్సినంత గ్లామర్ తెచ్చారు. ఇద్దరిని పూరీ జగన్నాథ్ పర్ఫెక్ట్ గా వాడుకున్నాడు. అయితే డబుల్ ఇస్మార్ట్ లో కూడా వీరిని రిపీట్ చేస్తారని అనుకున్నా అది జరగట్లేదని తెలుస్తుంది. డబుల్ ఇస్మార్ట్ ఇప్పటివరకు ఇచ్చిన అప్డేట్స్ లో హీరోయిన్స్ విషయంలో మాత్రం క్లారిటీ రాలేదు. కావాలని సీక్రెట్ గా ఉంచుతున్నారా లేదా హీరోయిన్స్ విషయాన్ని లైట్ తీసుకున్నారా అన్నది తెలియాల్సి ఉంది. విజయ్ దేవరకొండతో పూరీ చేసిన లైగర్ హిట్ ఐతే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పూరీనీ నమ్మి సినిమా చేసే హీరోలు లేకుండా అయిపోయింది. ఆ టైం లో రామ్ మళ్లీ ఛాన్స్ ఇచ్చాడు. ఇస్మార్ట్ శంకర్ ముందు కూడా పూరీ డౌన్ లో ఉండగా రామ్ డేర్ చేసి పూరీతో సినిమా చేశాడు. మరి ప్రస్తుతం హీరో డైరెక్టర్ ఇద్దరు కూడా కచ్చితంగా హిట్ కొట్టాల్సిన పరిస్థితి.. మరి ఈసారి కూడా ఇద్దరు మ్యాజిక్ చేస్తారా లేదా అన్నది చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773